https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

శనివారం | 08-03- 2025 సంపుటి: 15 , సంచిక: 338 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



### హిందీ జాతీయ భాష కాదు..

# బలవంతంగా రుద్దొద్దు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. “30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి” అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. “హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?” అని ప్రశ్నించారు.

**ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు 'నైస్'**

సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

**మోదీది టెస్టు మ్యాచ్.. నాది 20-20**

ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 - 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. “గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్” అని అన్నారు. గిఫ్ట్ సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి పలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. “దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా” అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు.

**ఉచితాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి**

కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు రైతులకు అందించామన్నారు. రుణ భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఉచితాలు పంచడంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, అది తన ఒక్కడి సమస్య కాదని చెప్పారు. మోదీ కూడా ఢిల్లీలో అనేక గ్యారెంటీలు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ఉచితాల కారణంగా నిజానికి మౌలిక సదుపాయాలపై రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఒలింపిక్స్‌కు హైదరాబాద్ అత్యుత్తమ నగరం**

హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాల్సిందిగా క్రీడా మంత్రి మాండవీయకు తాను వినతిపత్రం సమర్పించానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒలింపిక్స్ నిర్వహణకు హైదరాబాద్ అత్యుత్తమ నగరమని చెప్పారు. ఎన్నో అంతర్జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించామని, ఇక్కడ ఉన్నన్ని మౌలిక సదుపాయాలు ఎక్కడా లేవని చెప్పారు. ఒలింపిక్స్‌లో పాల్గొన్న సానియా మీర్జా, పీవీ సింధు, నిఖత్ జరీన్ హైదరాబాద్‌కు చెందిన వారేనని గుర్తు చేశారు. అలాంటి హైదరాబాద్‌ను కాదని మోదీ అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాలని చూస్తున్నారని ఆరోపించారు.

**కాంగ్రెసలో ప్రజాస్వామ్యం ఎక్కువ**

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువ కావడం బలహీనతేనని రేవంత్ అంగీకరించారు. ఐదు సార్లు రాజ్యసభ సీటు వచ్చినా.. ఆరోసారి రాలేదని బహిరంగంగా విమర్శిస్తారని, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తారని ఎద్దేవా చేశారు. బీజేపీలో అద్వాణీ, మురళీ మనోహర్ జోషి వంటి నేతలను పక్కన పెట్టినా అడిగేవాళ్లు లేరన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం చెబితే.. అదానీ నిధులను తాను వెనక్కి ఇవ్వలేదని, ప్రతిపక్షాలు నిందలు వేసినందుకే ఆ పని చేశానని చెప్పారు. కుంభమేళాను తాను వ్యతిరేకించలేదని, తన కుటుంబ సభ్యులు కుంభమేళాకు వెళ్లారని చెప్పారు. అయితే, భద్రాద్రిలో పురాతనమైన రామ మందిరం ఉందని, దానికి మోదీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

# అసెంబ్లీకి వస్తా.. కాంగ్రెస్‌ను ఎండగడతా

### వారికి చాలా సమయం ఇచ్చాం

**హామీలు నెరవేరుస్తారని చూశాం.. ఏమీ చేయకపోగా అసత్య ప్రచారం చేస్తున్నారు**

**రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు.. ఎప్పుడు ఎన్నికలొచ్చినా బీఆర్ఎసకు బ్రహ్మరథం పడతారు**

**ఏప్రిల్ 27న వరంగల్‌లో బహిరంగ సభ.. 10 లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు**

**పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై సమాలోచన**



మర్కుక్/హైదరాబాద్, మార్చి 7: 'కాంగ్రెస్ పార్టీకి చాలా సమయం ఇచ్చాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఓపికగా ఎదురుచూశాం. కానీ, కాంగ్రెస్ సర్కారు ఏమీ చేయకపోగా.. రైతులు, ప్రజలకు ఇబ్బంది కలిగించే అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోపించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తానే స్వయంగా పాల్గొని ప్రభుత్వ తీరును ఎండగడతానని వెల్లడించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రక్షణ కవచమని 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి రుజువైందని చెప్పారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ నేతలతో కేసీఆర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో కేటీఆర్, హరీశ్ సహా పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. వచ్చే నెలలో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 25 ఏళ్ల వేడుకలు, వరంగల్‌లో భారీ బహిరంగ సభ, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంతో పాటు దేశంలో వర్తమాన రాజకీయ పరిస్థితులపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ఆశ పెట్టిన గ్యారెంటీలను నమ్మి గెలిపించిన ప్రజలు.. ఇప్పుడు ఆ పార్టీ నిజస్వరూపం తెలుసుకున్నారని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎసకు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దామని, ఆ తర్వాత బీసీల పక్షాన పోరాడదామని పార్టీ నేతలతో అన్నారు. బీఆర్ఎసపార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ సమాజం గర్వపడేలా రజతోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వరంగల్‌లో ఏప్రిల్ 27న 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని పేర్కొన్నారు. బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని చెప్పారు. అందుకోసం త్వరలో కమిటీలను వేయనున్నట్లు తెలిపారు.

**పార్టీ బలోపేతానికి కమిటీలు..**

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కేసీఆర్ పేర్కొన్నారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీలో యువత, మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వమున్నా తెలంగాణకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాయని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయ పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతోందని, ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని కేసీఆర్ పేర్కొన్నారు.

**రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ..!**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఎవరిని బరిలో దించాలన్న దానిపై జరిగిన చర్చలో ప్రధానంగా సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, దాసోజు శ్రవణ్ పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఇందులో ఇద్దరిని పోటీలో నిలబెట్టే అవకాశం ఉంది. ఆ ఇద్దరు ఎవరనేది కేసీఆర్ త్వరలో ప్రకటిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

**కేంద్ర కొత్త ఐటీ బిల్లుతో పౌరుల డిజిటల్ గోప్యతకు ముప్పు: కేటీఆర్**

కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను (ఐటీ) బిల్లుతో పౌరుల డిజిటల్ గోప్యతకు ముప్పు కలగనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇందులో ప్రస్తావించిన 'వర్చువల్ డిజిటల్ స్పేసెస్'.. వేధింపులకు, దుర్వినియోగానికి, విస్తృత నిఘాకు దారితీయొచ్చని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా, ఈమెయిల్స్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతాలపై పన్ను తనిఖీ పేరుతో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఐటీ అధికారులకు అపరిమిత అధికారాలను ఇచ్చేలా ఉందని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లును దేశపౌరులు, విపక్షాలు వ్యతిరేకించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**శ్రీవిద్యకు కేటీఆర్ అండ**

హైదరాబాద్ సిటీ: సనత్‌నగర్‌లోని దాసారం బస్తీకి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి మల్లెల శ్రీవిద్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన “ఆధార్ ఇప్పిస్తే.. ఈ చిన్నారి చదువుకుంటుంది..” అనే వార్తా కథనానికి స్పందించిన ఆయన శుక్రవారం తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి ఆమె తల్లిదండ్రులతో మాట్లాడారు. ఆమె రెండేళ్ల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీవిద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

### 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం

# వాహనం పంపిణీ

**- 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మొదటి పేజీ తరువాయి...

శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇలు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పక్కా బీఆర్ఎస్!

మొదటి పేజీ తరువాయి...

డంప్‌యార్డ్ విషయం చేయి దాటిపోయిందని, ప్రభుత్వ నిర్ణయం మారదని స్పష్టం చేశారు. కాగా, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయన కాంగ్రెసలో చేరడాన్ని ముందు నుంచి జీర్ణించుకోలేని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాసగౌడ్ వర్గీయులు శుక్రవారం బీరంగూడలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత అవసరాలు తీర్చుకునేందుకు పార్టీలో చేరిన వ్యక్తితో ఎప్పటికైనా నష్టమేనన్నారు. కాంగ్రెస్ పార్టీని బహిరంగంగా అనరాని మాటలు అంటున్నా ఇంకా కొనసాగించడమంటే పార్టీ కార్యకర్తలు, నాయకుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. తన వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ప్రకటన విడుదల చేశారు. తాను కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. ప్యారానగర్ డంప్‌యార్డ్ తొలగించే అంశంపై పార్టీలకతీతంగా చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పే సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు.




https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

శనివారం | 08-03- 2025 | సంపుటి: 15 , సంచిక: 338 | నిజామాబాద్ | పేజీలు : 12, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

### హిందీ జాతీయ భాష కాదు..

# బలవంతంగా రుద్దొద్దు

## దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?



### ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
### ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
### ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 7: లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు.

తరువాయి 2వ పేజీలో...



### 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం

# వాహనం పంపిణీ

### - 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాలేరు మార్చి 07( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి :6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వాలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ప్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**

పాలేరు : కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల

తరువాయి 2వ పేజీలో...

### ప్రజల దృష్టి మళ్లించేందుకే

# కాంగ్రెస్ కొత్త నాటకం

### - 6 గ్యారంటీలపై ముందుగా అఖిలపక్ష సమావేశం నిర్వహించండి - బండి సంజయ్ డిమాండ్



హైదరాబాద్, మార్చి 7 (ప్రజాకలం ప్రతినిధి): ఆరు గ్యారంటీలు, హామీల అమల్లో వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ కొత్త నాటకానికి తెరదీసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. అఖిలపక్ష సమావేశం పెట్టే ముందు 6 గ్యారంటీలు, హామీలపై అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. యువతకు నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలపై ముందుగా అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్‌నాం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ అఖిలపక్ష సమావేశం లక్ష్యమా అని ఆయన ప్రశ్నించారు. ఏకపక్షంగా ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని కేంద్రంపైకి నెపం నెట్టి ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరమని బండి సంజయ్ చెప్పారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచ్చేస ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఉద్యోగుల జీత భత్యాలను పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తక్షణమే పొరపాటును సరిదిద్దుకుని మున్సిపల్ డ్రైవర్లు, శానిటేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ల వేతనాలను సరి చేయడంతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలను పెంచాలని సంజయ్ డిమాండ్ చేశారు.

# నేను పక్కా బీఆర్ఎస్!

### నేను కాంగ్రెసోణ్ని కాదు! అదో పార్టీనా..? - పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
### డంప్‌యార్డ్ సమస్యపై తనను కలిసినగ్రామస్థులపై ఎమ్మెల్యే మండిపాటు
### ఆయన అభ్యంతరకర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్- నా వ్యాఖ్యలను వక్రీకరించారు: ఎమ్మెల్యే

పటాన్‌చెరు, మార్చి 7 : ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ టికెట్‌పై పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. కాంగ్రెస్ కండువా కప్పుకొన్న సంగతి తెలిసిందే. ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలిచే ఎమ్మెల్యే.. తాజాగా కాంగ్రెస్ పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గుమ్మడిదల మండలం ప్యారానగర్ జేఏసీ నాయకులు, గ్రామస్థులు తమ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జీహెచ్‌ఎంసీ డంప్‌యార్డ్‌ను ఎత్తివేయాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేసేందుకు ఇటీవల ఆయన క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు, ఎమ్మెల్యేకు మధ్య వాదన జరిగింది. 'మీరు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉన్నారు కదా. ప్యారానగర్ డంప్‌యార్డ్‌ను ఎత్తివేయించండి' అని కొందరు అడగడంతో మహిపాల్‌రెడ్డి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. 'నేను కాంగ్రెస్ పార్టీకి చెందినవాడిని కాదు. అదో పార్టీనా? నేను పక్కా బీఆర్ఎస్' అంటూ అభ్యంతకమైన వ్యాఖ్యలు చేసిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్యారానగర్ డంప్‌యార్డ్ ఉద్యమం జరుగుతున్నా తనకు మాట మాత్రం చెప్పకుండా కొందరు నాయకులతో కలిసి రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



స్థానిక ఎమ్మెల్యేగా తన వద్దకు రాకుండా ఏం చేస్తున్నారని గ్రామస్థులను నిలదీశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో తాను పార్టీలను చూడనని వ్యాఖ్యానించారు.

తరువాయి 2వ పేజీలో...




### అసెంబ్లీకి వస్తా..
### కాంగ్రెస్‌ను ఎండగడతా

వారికి చాలా సమయం ఇచ్చాం
హామీలు నెరవేరుస్తారని చూశాం..
ఏమీ చేయకపోగా అసత్య ప్రచారం చేస్తున్నారు
పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..
ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై సమాలోచన

### బిల్లుల మంజూరుకు

# 20శాతం కమీషన్లా?



- కాంట్రాక్టర్ల ధర్నా.. ప్రభుత్వ ప్రతిష్ఠకు మాయని మచ్చ
- మంత్రులకు కమీషన్ల ఆరోపణలపై రాహుల్ స్పందించాలి
- బనకచర్లతో 200టీఎంసీల తరలింపునకు బాబు కుట్ర
- ఈ విషయంపై రేవంత్‌రెడ్డి స్పందించరా?: హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 7 (ప్రజాకలం ప్రతినిధి): "మాది ప్రజా ప్రభుత్వమని ప్రచారం చేసుకునే భట్టి విక్రమార్క బకాయిలు చెల్లించాలని కాంట్రాక్టర్లు సచివాలయానికి వేస్తే ఎందుకు మొహం చాటేశారు? పోలీసులను అడ్డుపెట్టుకొని వెనుక గేటునుంచి ఎందుకు వెళ్లిపోయారు? ప్రజా ప్రభుత్వమంటే పలాయనం చిత్తగించడమేనా?" అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఢిల్లీ బాస్‌లకు కప్పం కట్టేందుకు అన్ని వర్గాల నుంచి మంత్రులు లంచాలు తీసుకుంటున్నారని లోకం కోడై కూస్తోందని పేర్కొన్నారు. సచివాలయంలోని ఆర్థిక మంత్రి చాంబర్ ఎదుట కాంట్రాక్టర్లు ధర్నా చేయడం.. ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తోందని ఓ ప్రకటనలో తెలిపారు. బిల్లుల మంజూరుకు 20శాతం కమీషన్ తీసుకుంటున్నారంటూ కాంట్రాక్టర్లే స్వయంగా చెప్పడం.. ప్రభుత్వ ప్రతిష్ఠకు మాయని మచ్చగా నిలుస్తోందని పేర్కొన్నారు. నీతి సూత్రాలు చెప్పే రాహుల్ గాంధీ.. ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు సుమోటోగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కమీషన్లకు ఆశపడి కొందరు మంత్రులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న వైనం, కాంగ్రెస్ ప్రభుత్వ కమీషన్ల కక్కుర్తి సచివాలయం సాక్షిగా బట్టబయలైందన్నారు. పెండింగ్ బిల్లులపై సర్పంచ్‌లు రోడ్డెక్కినా ప్రభుత్వం కరుణించడం లేదని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకే రూ.6వేల కోట్లు బాకీ పడిందని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ల తరహాలో ఉద్యోగులు కూడా కమీషన్లు ఇవ్వాల్సిందేనా? అని నిలదీశారు. కాగా, బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్ ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తామని, తెలంగాణకు నష్టమేమీ లేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి చెబుతుంటే.. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ స్పందించరా? అని నిలదీశారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకు పోతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బనకచర్లతో తెలంగాణకు ఏం నష్టమని ఏపీ సీఎం స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా సీఎం, రాష్ట్ర మంత్రులు ఎవరూ గట్టిగా స్పందించలేదని ఆరోపించారు. చంద్రబాబుతో దోస్తీచేస్తూ రాష్ట్రానికి మోసం చేస్తారా? అని నిలదీశారు.

# డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారం ఆపండి

### - కాంగ్రెస్, బీఆర్ఎసలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపాటు

హైదరాబాద్, మార్చి 7 (ప్రజాకలం ప్రతినిధి): చట్టసభల్లో మహిళా రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తున్న పార్టీలే నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాలు తగ్గబోవని స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం నిర్వహించిన విధంగానే ఈసారి నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని చెప్పారు. త్వరలో జనగణన ప్రారంభమవుతుందని ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహిళా ఉపాధ్యాయులు, పట్టభద్రులు 90శాతం మంది బీజేపీకే ఓటువేసినట్లు సర్వేలో తేలిందని కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని బీజేపీ



జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. మహిళాశక్తిని గుర్తించడం వల్లే దేశ ప్రథమ పౌరురాలుగా ద్రౌపది ముర్మును, ఆర్థిక మంత్రిగా నిర్మలకు ప్రధాని మోదీ బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. కాగా, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ శనివారం హైదరాబాద్ రానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ముఖ్యులతో సమావేశాలు నిర్వహించనున్నారు.

ప్రజాకలం

శనివారం, మార్చి 8, 2025

# రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. ''ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది. అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు. అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు. అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగదారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు, మరియు ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల వాణిజ్య యుద్ధం ముదిరే అవకాశం ఉంది.

## శ్రీ భగవాన్ 76వ జన్మదిన వేడుకలు



కాల్వశ్రీరాంపూర్,మార్చి07:(ప్రజాకలం ప్రతినిధి) పరమాత్మ పరంజ్యోతి శ్రీ భగవాన్ 76 వజన్మదిన వేడుకలు మండల కేంద్రంలో అమ్మ భగవాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భగవాన్ పాదికలకు పంచమృతాలతో అభిషేకం నిర్వహించి, సేవకులు, భక్తులు భక్తి కీర్తనలు ఆలపించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలలో అమ్మ భగవాన్ సేవా సమితి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముగిసిన డబ్బా పంతులమ్మ శకం

## - పంతులమ్మ అంటే తెలియని వారు ఉండరు..



ఇబ్రహీంపట్నం మార్చి 7 (ప్రజా కలం ప్రతినిధి )

ఎక్కడో నల్గొండ జన్మించి వైద్య వృత్తిలో రాణించి సేవ చేస్తూ ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామానికి సుమారు 1956లో వచ్చారు. పంతులమ్మను సిలివేరి రత్నమ్మ అని కూడా అంటారు. సిలువేరి ఐజాక్ రత్నంతో వివాహం జరిగింది. వారిరువురూ కలిసి గ్రామాల్లో సువార్త సేవలు చేస్తూ ఉండేవారు. అప్పటి కాలంలో బిఎస్సి నర్సింగ్ చేసి అనాదికాలంలోనే వైద్య వృత్తిని చేత పట్టుకొని డబ్బా గ్రామంలో సేవ చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవారు. రత్నమయ్య దేవుని సేవ చేస్తూ డబ్బా గ్రామానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పంతులమ్మ చేస్తున్న వైద్య వృత్తికి ఎంతోమంది దాసోహం అయ్యారు. వైద్య వృత్తిలో రాణించిన పంతులమ్మ నవ దంపతులకు కాన్పు కావడానికి మందులు ఇచ్చేవారు. దీంతో ఉన్న ఊరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో డబ్బా పంతులమ్మగా పేరు ప్రఖ్యాతలను గాంచింది. అంతేకాకుండా డబ్బా గ్రామంలో వైద్య వృత్తి చేస్తూ ఎంతోమందికి కాన్పులు చేశారు. సుమారు గ్రామంలో 50 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ కూడా పంతులమ్మ చేతిలో పుట్టిన వారే, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఈ పంతులమ్మ చేసిన సేవలు ఎనలేనివి. పంతులమ్మకు నలుగురు కుమారులు. మొదటి కుమారుడు ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ రిటైర్మెంట్ అయ్యారు. రెండో కుమారుడు జ్ఞాన ప్రసాద్ నీటిపారుదల శాఖలో ఇంజనీర్ పనిచేస్తూ రిటైర్మెంట్ తీసుకున్నారు. మూడో కుమారుడు జ్ఞాన సుధాకర్ వెస్లీ డిగ్రీ కళాశాలలో క్లర్కుగా పనిచేస్తున్నారు. నాలుగవ కుమారుడు జ్ఞాన కరుణాకర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. ఈ మధ్యనే బైబిల్ ట్రైనింగ్ కూడా చేశాడు. ఇలా కొనసాగుతున్న తరుణంలో అనారోగ్యంతో ఐజాక్ రత్నమయ్య కొన్ని సంవత్సరాల క్రితం పంతులమ్మ భర్త సిలువేరి ఐజాక్ రత్నం మరణించారు. పంతులమ్మ నలుగురు కొడుకులు హైదరాబాదులో నివసిస్తుండడంతో కొన్ని సంవత్సరాల క్రితం డబ్బా నుండి హైదరాబాద్ కు కొడుకుల దగ్గరకు వెళ్ళింది. కుటుంబ సభ్యుల మధ్య గడుపుతున్న పంతులమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సమాధి కార్యక్రమం మెట్టుగూడలోని సమాధుల స్మశాన వాటికలో సమాధి చేయడం జరిగింది. దీంతో డబ్బా గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...



రుద్రంగి, మార్చి 07, (ప్రజాకలం ప్రతినిధి)

మహిళ లేనిదే మానవాళికి మను గడ లేదు..
కాదు అనడానికి మన సమాజం అడ్డు రాదు..
తరుణి మీరు ఈ జగతికి ఒక వరం..
అమ్మలా చెల్లిలా ఆలీలా అన్ని పాత్రలకు చేస్తారు సమన్యాయం..
అతివలకే సాధ్యం ఈ ఏకపాత్రాభినయం..
అందుకు ఏమిచ్చి తీర్చ లేము మీ ఋణం..
ఆలనలో, లాలనలో, పాలనలో అవలీలగా
ఆరితేరిన అతివలు అంటారు మిమ్మ ల్ని అసమాన ప్రతిభావంతులు..
అన్ని రంగాల్లో ఉన్నాయి మీ చేతులు..
అనుకుంటే మారుస్తారు విధి తలరాతలు..
అవని పైనే కాదు అంతరిక్షం లో కూడా మోపారు మీ అడుగులు..
అందువల్లే అయ్యారు మీరు మానవాళికి ఆదర్శ మూర్తులు..
అందుకు ఆధారాలు అనేకమున్నాయి చరిత్రలో ధీరవనితల గాధలు..
పురాణాల నుండి ప్రస్తుతం వరకు ఉన్నారు ప్రత్యేక స్థానం యందు..
నాయకత్వ లక్షణాలతో నిలబడుచున్నారు రాజకీయ వరుసలో ముందు..
నాయకురాళ్లై ఏలుతున్నారు ఈ దేశం నందు..
మగువ తెగువ ముందు మూగబోవా మగాడి చిందు..
నిరంతరం పనిచేసే యంత్రాలైన చిన్న బోవామీ అలు పెరుగని సేవ ముందు..
ఆమెకున్న ఓపిక యందు అతనికి లేకపోయే నయాపైసా వంతు..
అనుకున్న చోట ప్రదర్శిస్తారు మీ శక్తియుక్తులు..
అవసరమైతే అవుతారు మీరు ఆదిపరాశక్తులు..
సందేహంలేదు మగాడి సక్సెస్ కి మీరు రూట్ మ్యాపులు..
కుటుంబ సహకారానికి మీరు నిర్విరామ సేవా ప్రవాహత్యాపులు..
జగమంతా మీ హస్తం ఇది జగమెరిగిన సత్యం..
అందుకే మూకుమ్మడిగా చెపుతున్నారు జనాలు..
మహిళాలోకానికి నీరాజనాలు..

-: రచన:-

హరినాథ్ రాజు చెన్నమాధవుని ప్రిన్సిపాల్,
కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రుద్రంగి

# విశ్రాంత సింగరేణి ఉద్యోగి స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

## - మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం

## - అభినందించిన సదాశయ ఫౌండేషన్



గోదావరిఖని, మార్చి 07: (ప్రజాకలం ప్రతినిధి) సింగరేణి ఆర్జీ టు వర్క్ షాప్ లో ఫోర్ మెన్ గా పనిచేసి రిటైర్ అయిన మొగుళ్ళ ఈశ్వర్ రెడ్డి శుక్రవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తన మరణానంతరం నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని మొగుళ్ళ ఈశ్వర్ రెడ్డి అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి కి తన అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిటైర్డ్అయి హైదరాబాదులో స్థిరపడిన ఈశ్వరరెడ్డి సాన రామకృష్ణారెడ్డి లను స్ఫూర్తి గా తీసుకొని నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం తనకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఎండపల్లి, మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రోజున ప్రాథమిక పాఠశాల గుల్లకోట లో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయుల ను ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించడం జరిగింది భారతీ య సంస్కృతి సాంప్రదాయము మహిళల పాత్ర కుటుంబ జీవనము సమన్యాయం కోసం ప్రపంచవ్యాప్తంగా మహిళలు చేసిన పోరాటాలు సమాజ ఉన్నతిలో స్త్రీ పాత్ర సమాన అవకాశాలు మొదలగు అనేక విషయాలను ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ విద్యార్థిని విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి, ఆర్. మాలతి లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. నరేష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘంతో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థక్చర్ సమావేశం..

## - పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్

గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి లో అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి (గుర్తింపు సంఘం) అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి అండ్ ఎండి స్థాయి 38 వ సమావేశానికి సి అండ్ ఎండి బలరాం నాయక్, అధికారుల తో పాటు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో సమావేశం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో కార్మికుల అలవెన్సుల ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని అడుగగా, దీని పై ఇన్కమ్ టాక్స్ ఇవ్వడం వలన కంపెనీకి సంవత్సరానికి 91 కోట్లు ఖర్చు అవుతుందని యాజమాన్యం పేర్కొన్నప్పటికిని, దీనిపై యాజమాన్యం చెల్లించేందుకు అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా సొంత ఇంటి పథకం అమలు పరచుటకు అంగీకరించారని, దీనిపై విధివిధానాలు రూపొందించడానికి కమిటీలో నిర్ణయించుతామని యాజమాన్యం పేర్కొందని తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ పెట్టడానికి అంగీకరించారని, రిటైర్ అయిన కార్మికులకు మందులు హైదరాబాదులో ఉన్నవారికి సింగరేణి భవన్ లో ఇచ్చుటకు అంగీకరించారని, రిటైర్ అయిన కార్మికులు కంపెనీ హాస్పిటల్ లో అడ్మిట్ అయితే నలభై శాతం హెల్త్ కార్డు లో కట్టింగ్ చేయరని వారు పేర్కొన్నారు. సింగరేణి లో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో కార్మికులకు లాకర్స్, కబోర్డ్స్, ఆఫీస్ లలో ఫర్నిచర్స్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో సెక్యూరిటీ, హాస్పిటల్స్ సిబ్బంది, ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ అన్ని రకాల మజ్దూర్ల డిసిగ్నేషన్స్ ను మార్చుటకు అంగీకరించారని తెలిపారు. బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా ఇస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో డిస్మిస్ ఐన కార్మికులకు ఐదు సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరంలో వంద మస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించుటకు అంగీకరించారని, లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు అంగీకరించారని అన్నారు. సింగరేణి లో జేఎంఓ, జేటిఓ, జేఏఓ లకు ఏ గ్రేడ్ లో ఐదు



సంవత్సరాలు ఉన్నవారికి ఈవన్ గ్రేడ్ కు ఎలిజిబులిటీ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో మారుపేర్లపై పనిచేసిన కార్మికుల పిల్లలకు మరియు డేట్ అఫ్ బర్త్ మార్పు కొరకు సర్టిఫికెట్స్ పెట్టిన వారికి మరియు విజిలెన్స్ కేసులు యాజమాన్యం, గుర్తింపు సంఘంతో కమిటీ వేసి పరిష్కరించుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో పదకొండు రకాల అలవెన్సులను పెంచుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో డిస్మిస్ ఐన జేఎంఈటి లందరిని వెంటనే తీసుకుంటారని తెలిపారు. సింగరేణి లో ఈపీ ఆపరేటర్లకు మిషనరీ గ్రేడ్ ప్రకారం డి నుండి సి కి, సి నుండి బి గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో సొంత ఇల్లు కట్టుకున్న వారికి క్వాటర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకరించారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో మైనింగ్ స్టాఫ్ తో పాటు ట్రేడ్స్ మెన్స్ లకు కూడా మెడికల్ అన్ ఫిట్ ఐన వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. నవంబర్ 28 న గత డైరెక్టర్ పా సమావేశంలో అంగీకరించిన ఎన్ మైనస్ వన్ తో పాటు అన్ని అంశాలకు చైర్మన్ గారు అప్రూవల్ ఇచ్చారని , వీటిని త్వరలో అమలు చేస్తారని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి అధికారులతో పాటు గుర్తింపు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే సారయ్య, కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, అక్బర్ ఆలీ, వై రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మల్లాపూర్ మార్చి 07 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో 2025-26 విద్య సంవత్సరం కొరకు అడ్మిషన్ లు ప్రారంభం అయినవి అని 6 వ తరగతి & 7 నుండి 10 తరగతి (మిగిలిన సీట్ల కోసం) దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 10/03/2025 అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమెష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులను పరిష్కరిస్తాము..

## - హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని మార్చి07: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ నివాసంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చిన మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల కార్మికుల పిల్లలు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ ముందే మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామనీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇట్టి సమస్య పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తో ఇంతకముందే మాట్లాడడం జరిగిందనీ త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపెడతామని శుక్రవారం ఆయన నివాసంలో పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. నా మీద ప్రేమ చూపి నన్ను గెలిపించిన మీకు ఖచ్చితంగా మీ సమస్య ను పరిష్కరిస్తానని. ఇది నా మాట, మీకు ఉద్యోగాలు తెప్పించే బాధ్యత నాది అని తెలియజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో లక్క శ్రావణ్ గౌడ్, తిరుమల శ్రీనివాస్, రామిళ్ళ సందీప్, పున్నం వెంకటేష్, పర్తపల్లి హరీష్, ఇంజపెల్లి ఓం ప్రకాష్, సాయికిరణ్, ఈర్ల రాజయ్య, డిష్ బాబు లు ఉన్నారు.



## మార్చి 12న జాబ్ మేళా నిర్వాహన

### - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి,మార్చి07:(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని పే టీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల12న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేటిఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని,ఈ పోస్ట్ కు10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు18 నుంచి 40 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మార్చి12న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 7013188805,8985336947,8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## గోదావరి నది లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఎండపల్లి, ధర్మపురి మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామం లో తేదీ 07.03.2025 శుక్రవారం రోజున ఉదయం అందాద 7 : 00 గంటల సమయం



లో ధర్మపురి మండలం లోని రాయపట్నం గ్రామంలో గల గోదావరి నదిలో గుర్తుతెలియని మగ వ్యక్తి యొక్క శవం గోదావరి నది లో తేలుతుందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడు యొక్క వయస్సు అందాద 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుదని పేర్కొన్నారు ఆ శవం ఎవరనేది నదిలోకి ఎలా వచ్చింది ప్రమాదవశాత్తు పడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయాన్ని ఆరా తీస్తున్నామని ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ పేర్కొన్నారు చనిపోయిన వ్యక్తి ఎవరు అనేది తెలిస్తే నే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు మృతుడి వివరాలు తెలిసినవారు 8712656824 నెంబర్ కి కాల్ చేయాలని ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఆలయంలో కుంకుమ పూజ



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : గ్రామ దేవత పోలేరమ్మ ఆలయంలో విశ్వబ్రాహ్మణ మహిళ కమిటీ తరపున కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఆలయ పురోహితులు రామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ మహిళ కమిటీ సభ్యులచే కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమం ప్రతి శుక్రవారం జరపబడును అని ఆలయ పూజారి రామకృష్ణ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగల రమ్య, కోటగిరి లావణ్య,గాలిపెల్లి దివ్యవాణి, ఉప్పుల రూప,కత్రోజు లతా ,కడార్ల లావణ్య, తునికి వైష్ణవి,ముమ్మాడి కళ్యాణి,సజ్జనపు లక్ష్మి, తిప్పవరపు అరుణ, తిప్పవరపు రజిత, విశ్వబ్రాహ్మణ మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం..




మల్లాపూర్ మార్చి 07 ( ప్రజా కలం ప్రతినిధి) మండలం లోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామం లోని ఎంపీపీ ఏస్ పాఠశాల సిబ్బంది మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వంశీధర్ రెడ్డి మహిళా ఉపాధ్యయునిలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరుపుల సుధాకర్, ఉపాధ్యాయునిలు ప్రజ్ఞ, ప్రియాంక పాల్గొన్నారు.

## మహిళసాధికారతపై డాక్యుమెంటరీ చిత్రీకరణ

### మహిళ సమాఖ్య సభ్యుల అభిప్రాయాలు సేకరణ

### పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) :తెలంగాణ రాష్ట్రంలో మహిళలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో



పాటు మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను తయారు చేయుటతో మహిళలకు చేకూరే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన చిత్రీకరణ బృందం శుక్రవారం మెట్ పల్లి మండలంలోని జాగృతి మండల సమాఖ్య సభ్యుల అభిప్రాయాలను, ప్రభుత్వ పథకాలతో కలిగిన ఆర్థిక ప్రయోజనాలను చిత్రీకరించారు. మెట్ పల్లి మండల సమాఖ్యకు బస్సును అందిస్తున్నందుకు ముఖ్యమంత్రికి మహిళలందరూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, ఎలాల రమ, పులి జ్యోతి, కసాడి సోని, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ విమోచన, సీసీ లు సూరయ్య, శ్రీనివాస్, అశోక్, పురుషోత్తం, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ను మాయ సభగా మార్చిన

## అమరవాది లక్ష్మీనారాయణను తరిమికొట్టండి

### - ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా




ఎండపల్లి, మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో పత్రికా సమావేశంలో తెలంగాణ పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ అయ్యా అమర వాధి తెలంగాణ ఏర్పడక ముందు నుండి ఇప్పటివరకు నీవే ఆర్య వైశ్య మాయసభగా చలామణి అవుతున్నావు కాని నీ మీద పోటికి వేరే ఒక వ్యక్తి అనగా నాగర్ కర్నూల్ చెందిన మిడిదొడ్డి శ్యాంసుందర్ పోటీలో ఉండగా మీరు మంచితనంగా తప్పుకొని అతనికి ఏకగ్రీవంగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని గా ఇచ్చినట్లయితే మీకు ఎంతో కొంత గౌరవం దక్కేది కాని అతను పోటీ లో నిలబడగానే అక్కడక్కడ మీటింగ్ లో కొంతమంది ఈ సంఘంలో కొంతమంది సభ్యుల ను వారికి ఏం పని పాట ఉండదు వెదవలు అని తిట్టడానికి నీకు నోరు ఎలా వచ్చింది మరి నీవు ఇంతవరకు చేసిన పనులు ఏమిటి ఏ విలేజ్ లో సర్పంచులు ఎంపీటీసీలు జెడ్పిటిసిలు వార్డ్ మెంబర్స్ మా ఆర్య వైశ్యులు ఉన్నారో వారిని ఐదు వేల ఖర్చు పెట్టించి హైదరాబాదుకు పిలిపించుకొని 50 రూపాయల తో సాలువ తీసుకొని సన్మానించడం తప్ప మీరు ఈ 13 సంవత్సరాల నుండి కనీసం ఏ ఒక్క ని చేసిన పాపాన పోలేదు నిజంగా సంవత్సరానికి ఇద్దరి చొప్పున 26 మంది పేద వైశ్యులకు పెళ్లిళ్లకు ఉపాధికి తిండి లేని వారికి ఇల్లు లేని వారికి ఏమైనా సహకారాలు అందించినారా తెలుపగలరు అలాగే ఆర్యవైశ్య జాతిని కించపరిచే వాక్యాలు చేసినందుకు నీవు భేషరతుగా మీడియా ముందు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అసలు ఇది ఆర్యవైశ్య మహాసభనా మా యసభనా పందికొక్కుల మహాసభన ఆర్యవైశ్య మహాసభ అంటే ఎంతో గౌరవంగా ఉండేది అందరు ఆర్యవైశ్యులను సమానంగా చూడాలి కాని మీరు కోటీశ్వరుల కు రైస్ మిల్లర్ల కు మాత్రమే గౌరవించి మా పేద ఆర్యవైశ్యుల ను కించపరచడమే కాక చాలా దారుణం అలాగే నీకు మద్దతు తెలిపే వారికి ఏమన్నా సిగ్గు శరం ఉందా మీరు ఇన్ని సంవత్సరాలు పేద ఆర్య వైశ్యుల కు ఏం చేశారో అమరావాది లక్ష్మీనారాయణ తెలంగాణ ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తామని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్త ముత్యం శ్రీనివాస్ తో పాటు పత్రిక సమావేశం లో డిమాండ్ చేశారు.

## మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహాణ

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి

### - తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ట్రాక్టర్ల ద్వారా సేకరించాలి

### - మురికి కాల్వలను శుభ్రం చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు

### - పన్నులు 100 శాతం వసూలు ప్రత్యేక కార్యాచరణ

### - త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

### - ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,మార్చి07:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో మార్చి10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం,పచ్చదనం పెంపొందించేందుకు మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని,ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ డాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు.గ్రామంలోని కాలేజ్ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని అన్నారు.గ్రామాలలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని,కాలేజ్ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహకానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నర్సరీ క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను,ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మార్చి 15 లోపు 100% వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామంలోని అన్ని వార్డులలో ఫాగ్గింగ్ చేయించాలని,మాంసాహారం విక్రయించే దుకాణాలలో తాజా వస్తువులు మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,నీటి ట్యాంకులను రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ను అందరూ ఎంపీఓలు,ఎంపీడీవోలు,డి ఎల్ పి ఓ లు,డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్-2025 పై ఇంటింటికి అవగాహన..

### తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలి - నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

స్వచ్ఛ సర్వేక్షణ్-2025 లో రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించేందుకు చెత్తను బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించి సహకరించాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఎన్ టి పి సి, మేడిపల్లి చౌరస్తా తదితర ప్రాంతలలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్-2025 పై ఇంటింటికీ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని రామగుండం నగర పాలక సంస్థ, మెప్మా విభాగాల సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇంటి వద్ద నే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. హెూమ్ కంపోస్టింగ్ విధానంలో తడి చెత్త నుండి ఎరువు తయారు చేసుకొని మొక్కల పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. పొడి చెత్త ను మున్సిపల్ వాహనాలకు అందిస్తే డ్రై రీసోర్స్ సెంటర్ లేదా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ సంధర్భంగా వాడ వాడలా తిరుగుతూ స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, వార్డు అధికారులు మహేందర్, అభినవ్, శ్యామ్ కుమార్, అజయ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సూపర్ వైజర్ రాజాబాబు, మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## స్కూల్లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం




రుద్రంగి, మార్చి 07, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా స్కూల్ యాజమాన్యం 30 మంది విద్యార్థులు, నలుగురు ఆయాలకు బహుమతులు అందజేసారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ.. మహిళలు లేనిదే మనుగడ లేదని, అలాగే విద్యా బుద్ధులు నేర్పించే వృత్తిలో కొనసాగుతున్న మహిళలు గొప్ప వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడెం వీరన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

### - సీఎం, ఏఐసీసీ ఇంచార్జికి విజ్ఞప్తి చేసిన మండల కాంగ్రెస్ కమిటీ వెంకటాపురం



ములుగు (వెంకటాపురం) మార్చి 07 (ప్రజాకలం ప్రతినిధి )

పాడె మీదున్న కాంగ్రెస్ పార్టీకి ప్రాణప్రతిష్ట చేసిన ప్రజానేత పోడెం వీరయ్య అని వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకులు వీరయ్య అని కొనియాడారు. గతంలో పార్టీమారితే పదవులు ఇస్తామని , ఆర్థికంగా లబ్ది చేకూరుస్తానని కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రలోభ పెట్టిన , తనపై రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చిన, నమ్ముకున్న పార్టీనే తల్లిలా భావించి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్ధంగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న నిరాడంబరజీవి అని కొనియాడారు. ఎమ్మెల్యే కోటాలో పోడెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి, రాష్ట్ర మంత్రిగా పదవి ఇవ్వాలని కోరారు. జీవితమే పార్టీ, పార్టీనే జీవితంగా జీవిస్తున్న వీరయ్యకు తెలంగాణ ప్రభుత్వం లో సముచిత స్థానం కల్పించి గౌరవించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లకు విజ్ఞప్తి చేసారు.

## పి ఆర్ టి యు టి ఎస్ కార్యవర్గ నియామకం



ఎండపల్లి, మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎండపల్లి మండలం ఎంపీపీఎస్ పడకల్ లో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తు న్న మామిడి సంతోష్ ను నియమించారు జగిత్యాల జిల్లా కార్యదర్శులుగా బైరిశెట్టి. ధర్మేందర్, ఎంపీపీ ఎస్ ముంజంపల్లి, రామోజి. సంతోష్,ఎంపీపీ ఎస్ సూరారం వారిని, ఎండపల్లి మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దెందుకూరి జగన్నాథరావు, ఎంపీపీఎస్ కొత్తపేట గారిని నియమించినట్టు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనందరావు యాళ్ల. అమర్ నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియామకమైన వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మమ్ములను నియమించిన జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మ. రవి జోగం శ్రీనివాస్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాము జయంతి వేడుకలు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణ దాము జయంతి పురస్కరించుకొని శుక్రవారంనాడు వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే దాము జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ దాము ఎమ్మెల్యే ఉండగా ప్రతి గ్రామంలో మంచినీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యం కల్పించాలని, బాదం కుర్తి బ్రిడ్జి వారి కృషితో మంజూరు అయిందన్నారు. నియోజకవర్గానికి మంచి పేరుతో పాటు అభివృద్ధి కూడా చేశారని ఆయనను నియోజకవర్గ ప్రజలు మరువలేరని ఆయన లేని లోటు మరువలేని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్ ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నెంబర్ ఇల్లెందుల కృష్ణమాచారి,గడ్డం రాజిరెడ్డి, అంబల్ల జగన్, ఆర్కే గణేశ్,కొండేపు శ్రీనివాస్, కలాల రాజిరెడ్డి,సుతారి లింగారెడ్డి, తోకల సత్యనారాయణ, వేముల రవీందర్,శ్రీకర్ గౌడ్,గుంటుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, మార్చి 8, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## ఇన్స్పైర్ అవార్డులో గాయత్రి విద్యార్థి ప్రతిభ



పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని అమీమా తస్రీం ఇన్స్పైర్-మనక్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది.డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్-ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.రోడ్డు ప్రమాదాల ముందస్తు నివారణ అనే అంశంపై అమీమా చేసిన ప్రయోగానికి గాను ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ అమీమా ప్రతిభను కొనియాడారు.పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు విద్యార్థినికి సర్టిఫికెట్, రూ.10వేల నగదు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు.అమీమా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపల్ విజయ్,గైడ్ టీచర్స్ సదానందం,శరణ్య,రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను
## విజయవంతం చేయాలి..
### - ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్

గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 2025 ను పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో అంతర్జాతీయ



మహిళా దినోత్సవ వేడుకలు గోదావరిఖని, ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు తేది 08.03.2025 శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం. 3.00 గంటల వరకు కన్నుల పండుగగా నిర్వహించబడుతాయని ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మహిళలు, మహిళా ఉద్యోగులు, పారిశ్రామిక ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

## స్త్రీలు అబల కాదు సబల అని నిరూపించుకోవాలి
### - సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్




గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్ సింగ్ ఠాకూర్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకుర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సాధికారత గురించి వివరిస్తూ ప్రతి స్త్రీ శక్తివంతురాలై తగిన సమయంలో శక్తిని ఉపయోగిస్తూ ప్రతి రంగంలో విజయాన్ని సాధించాలని, మనిషి జననం నుండి మరణం వరకు ప్రతి అంశంలోనూ స్త్రీ శక్తి దాగి ఉందని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జై కిషన్ ఓజా మాట్లాడుతూ.. స్త్రీ యొక్క రూపాలను వివరిస్తూ ప్రతి ఒక స్త్రీ అబలా కాదు సబల అని నిరూపించుకోవాలని కోరడం జరిగింది. తథానంతరం ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు మనాలి ఠాకూర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డాక్టర్ జి. శారద, సభ్యులు సవిత, శ్రీదేవి, డాక్టర్ కిరణ్మయి, సమత, అరుణ, డాక్టర్ స్రవంతి,ఉష, జలజ, శ్రీలత ఇంకా అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ
## మహిళా దినోత్సవ వేడుకలు..




గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఏ రంగంలోనైనా మహిళలు విజయాన్ని సాధించగలరని ఆమె పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఆర్థిక స్వావలంబనం, స్వీయ అభివృద్ధి వంటి అంశాల్లో ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా, అధ్యాపకులు, విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు, స్థానిక మహిళా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కు మద్దతు ధర కల్పించాలి..

మల్లాపూర్ మార్చి 07 ( ప్రజా కలం ప్రతినిధి) ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు రైతన్నకు గిట్టుబాటు ధర దక్కడం లేదని రైతు బద్దం రాజేష్ తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుచేసిన ధరలో ఏలాంటి మార్పు రాలేదని రైతులపై ఎలాంటి వివక్ష చూపకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు పసుపు పంట కు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి అని అన్నారు.మెట్ పల్లి లో 11 న జరిగే పసుపు రైతుల మహా ధర్నా ను విజయవంతం చేసి ప్రభుత్వాలను మేల్కొలపాలని తెలిపారు.

## మహిళా రిక్షా కార్మికులకు
## పనితో పాటు ఆరోగ్య భద్రత ఉండాలి..
### - ఖని మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష
### - మహిళ రిక్షా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి
### - మహిళల రిక్షా కార్మికులను సన్మానించిన మద్దెల దినేష్



గోదావరిఖని, మార్చి 07: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నగర పాలక సంస్థ లో ఇంటి ఇంటికి తిరుగుతూ చెత్తను సేకరించే మహిళ కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా చేస్తున్న రిక్షా మహిళ కార్మికులను గోదావరిఖనిలోని 33వ డివిజన్ లో శుక్రవారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ రిక్షా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష హాజరై రిక్షా కార్మికులు నిరంతరం కష్టపడి పని చేస్తూ ఇంటింటికి చెత్త సేకరించి పారిశ్రామిక ప్రాంతాన్ని శుభ్రపరచడంలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు. అయితే కష్టపడి పని చేస్తున్న మీరు మీ కుటుంబాల కోసం మీ ఆరోగ్యాలు కూడా కాపాడుకోవాలని అన్నారు. మీరు ఆరోగ్యాంగా ఉంటేనే మీ కుటుంబం బాగుంటుందని, మీకు ఉద్యోగ భద్రత తో పాటు ఆరోగ్య భద్రత కూడా ఉండలని మీ సేవలు మీరు చేసే కృషి మరువలేనిది అని పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. నిరంతరం చెత్తా చెదారం, దుర్వాసనల మధ్యే ఉంటారని అయినా, కార్మికులు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. ఒక వేళ అనారోగ్యం పాలైతే ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేసుకునేంత స్తోమత వారికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక నుంచి అయిన రిక్షా కార్మికులకు మెరుగైన వైద్యం సిబ్బందికి అందించేందుకు ప్రయిత్నం చేయాలన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యపరంగా సమస్యలు ఏర్పడితే ఖర్చు లేకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఏఐటియుసి కాంట్రాకక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.ఏ గౌస్ మాట్లాడుతూ.. రిక్షా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలిన్నారు. అనంతరం మహిళా రిక్షా కార్మికులకు శాలువా తో సత్కరించి ఫీల్డ్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, మేదరి శ్రీనివాస్, పెర్క శ్రీనివాస్, తలపల్లి రవి, ఇందూరి రాజేశ్వర్ రావు, పొగాకు గోవర్ధన్, మానవ వికాస వేదిక, నాయకులు జూల మోహన్, ఇజ్జ రాజయ్య, రాజానర్సు, డప్పు రాజు, గంగరపు ప్రసాద్, అబ్బు, యాకుబ్, మరియు మహిళలు, పద్మ అనసూర్య, అరుణ, సౌజన్య, లలిత, వెంకటమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
### అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం




పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ సదానందం అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు విజయ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.మహిళల పై అత్యాచారాలు హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని,వీటిని అరికట్టడంలో ప్రభుత్వంలు పూర్తిగా విఫలం అవుతున్నాయని,మహిళ సంఘాలు మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై అత్యాచారలపై ప్రశ్నించే విదంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.మహిళలని అన్నిరంగాల్లో రాణించేవిదంగా ప్రభుత్వలు కృషి చేయాలని అన్నారు.అనంతరం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం పెద్దపల్లి మహిళా పట్టణ కమిటీని,మండల కమిటీలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ కమిటీ కన్వీనర్ గా లక్ష్మి,మండల కన్వీనర్ గా పద్మను వీరి తోపాటు 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆసల రమ,గౌరవ అధ్యక్షులు మడికొండ ఓదెమ్మ,శెనిగర తిరుమల రాజమ్మ,లక్ష్మి,విజయ,రజిని,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అరబిందో కాకతీయ పాఠశాలలో ప్రతిభల వెలుగులు
### - ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌లో కాకతీయ విద్యార్థి..ఉపాధ్యాయుడి సత్తా
### - రాష్ట్రస్థాయిలో కాకతీయ పాఠశాల విద్యార్థి,ఉపాధ్యాయుడికి సత్కారం

పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భారత ప్రభుత్వ ఆద్యర్యంలో టిఇఒఎఫ్ ఎస్ సంస్థ ఖమ్మంలో ఫిబ్రవరి 9న నిర్వహించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ అరబిందో కాకతీయ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి నాగశ్రీ సన్నిధి సీపీఓ విభాగంలో ప్రతిభ కనబర్చి జిల్లాలో ఉత్తమ విద్యార్థిగా మొదటి బహుమతిని గెలుచుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి. రమణా రావు శుక్రవారం వారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 6న హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాజ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వహకులు విద్యార్థి నాగశ్రీ సన్నిధి బహుమతిని అందజేశారు.అలాగే నిర్వాహకులు శ్రీ అరబిందో కాకతీయ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పెర్క సుధాకర్ ను తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుడుగా ఎంపిక చేసి,శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసినట్లు కరస్పాండెంట్ ఆర్.వి.రమణా రావు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుడుగా ఎంపికైన పెర్క సుధాకర్,పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి నాగశ్రీ సన్నిధి లను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి.రమణా రావు తోపాటు ఉపాధ్యాయ బృదం అభినందిచి శుభాకాంక్షలు తెలిపారు.

## పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
### - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హామీ ఇచ్చారు.పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు,జూలపల్లి మండలాల్లోని శివపల్లి,కోనరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణా రావు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని దశలవారీగా అమలు చేస్తామని,మొదటి విడుతలో శివపల్లి, కోనరావుపేట గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.త్వరలోనే నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని, రాబోయే నాలుగేళ్లలో 14 వేల ఇళ్లను మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని,ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుంచి పంట తరుగు పేరుతో దోపిడీ చేసిందని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గింజ తరుగు లేకుండా చేసి లాభం చేకూరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,ఎంఆర్ఓ,ఎంపీవో,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉప విద్యుత్ కేంద్రాల మరమ్మతుల సందర్భంగా విద్యుత్తుకు అంతరాయం



ఎండపల్లి, మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పరిధి లో నేడు శనివా రం రోజున 33/11 కేవీ ఉప విద్యుత్ కేంద్రాలు ఎండపల్లి గుల్లకోట ఉప విద్యుత్ కేంద్రాల మరమ్మతుల దృష్టా విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని విధ్యుత్ సరఫరా లో ఉదయం 10 : 00 గంటల నుండి మధ్యాహ్నం 12 : 00 వరకు నిలిపివేయబడును కావున ఎండపల్లి, రాజారాంపల్లి, గుల్లకోట, చర్లపల్లి, కొండపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు వివిధ గ్రామాల రైతులు సహకరించగలర ని ఏ డి ఈ ధర్మపురి, రాజారాంపల్లె ఏఈ బండి సమ్మయ్య తెలిపారు.

## గంజాయి పట్టివేత
### పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి మార్చ్ 7: బుగ్గారం మండలంలోని మద్దునూరు గ్రామ శివారులో గల పల్లె ప్రకృతి వనం వద్ద శుక్రవారం రోజున బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాలతనిఖీలో ఒక మోటార్ సైకిల్ మీద 50గ్రాముల గంజాయి తీసుకొని వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు



నమోదు చేయడం జరిగింది . గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆయన కోరారు. గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా,సరఫరా చేసినా,వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## అనారోగ్యంతో భర్త మృతి
### ఆపన్నాహస్తంకోసంఎదురుచూపు.. వేడుకుంటున్న భార్య, పిల్లలు..



ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు కూతురు (9), ఇద్దరు కొడుకులు (కవలలు) 4 సంవత్సరాలు. మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య, పిల్లలు అనాధలుగా మారారు. భార్య లక్ష్మీ కూడా ప్రస్తుతం అనారోగ్యం తో బాధపడుతుంది. ప్రస్తుతం భార్య, పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే మృతుని భార్య ఫోన్ పే నెంబర్ 9652028162 ఈ నెంబర్కు దాతలు ఎవరైనా ఉంటే 100 నుంచి 1,000/ కావచ్చు, మీరు పంపే ప్రతి రూపాయి వారికి మాత్రం వెలకట్టలేనిది.

### రాష్ట్రపతి భవన్ లో రాఘవ పూర్
## ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన

పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అమృత్ మహోత్సవంలో భాగంగా న్యూ ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒగ్గు డోలు ప్రదర్శనకు పెద్దపల్లి మండలం రాఘవా పూర్ కుంట సదయ్య ఒగ్గు డోలు కళాబృందం తమ బృందంతో కళా నైపుణ్యతను ప్రదర్శించారు.మార్చి 6 నుండి 9 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో రాఘవ పూర్ ఒగ్గు డోలు కళాకారులకు ఆహ్వానం అందినట్లు బృందం సభ్యులు కుంట సదయ్య పేర్కొన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో తమ బృందం పాల్గొని ఒగ్గు డోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.బృందం సభ్యులలో కుంట సదయ్య, కుంట రాజ్ కుమార్,కె.సదయ్య,కుంట రమేష్ తో పలువురు బృంద సభ్యులు వెళ్లారు.





## మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా..
## 'టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్' ప్రారంభం

### - అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్, ఎంఎస్డీ భాగస్వామ్యంతో..

హైదరాబాద్, మార్చి 7(ప్రజా కలం ప్రతినిధి)

మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్, ఎంఎస్డీ ఫార్మాస్యూటికల్స్ సంయుక్తంగా 'టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. భారత్‌లో 2022లో 1.5 లక్షలకు పైగా కొత్త హెచ్పీవీ సంబంధిత క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. సర్వైకల్ క్యాన్సర్ భారతీయ మహిళల్లో రెండో అత్యధిక క్యాన్సర్ కారణంగా నిలిచింది. ఈ అనారోగ్య సమస్యల నేపథ్యంలో బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ మహితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గైనకాలజిస్టును కలవడం, హెచ్పీవీ వ్యాక్సిన్ వంటి టీకాల సమాచారం తెలుసుకోవడం, స్క్రీనింగ్, నిరోధక చర్యలు పాటించడం ద్వారా మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఇది కేవలం చికిత్స కాదని, భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండేందుకు ముందుగా తీసుకోవాల్సిన చర్యల కూడా అన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ పద్మిని శిల్ప మాట్లాడుతూ ప్రతి మహిళ తనను తాను రక్షించుకునే శక్తిని కలిగి ఉందన్నారు. ముఖ్యంగా హెచ్పీవీ వ్యాక్సినేషన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల హెచ్పీవీ సంబంధిత వ్యాధులు, గర్భాశయ, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని నివారించవచ్చన్నారు. గైనకాలజిస్టును ప్రతి ఏడాది కలవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చేయాలన్నారు. లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం ఉత్తమం అన్నారు. ఈ చిన్నపాటి చర్యలు మహిళల ఆరోగ్యాన్ని గొప్పగా రక్షించగలవన్నారు. అందుకే ప్రతి మహిళా ముందడుగు వేయాలన్నారు. ఆరోగ్య భద్రత కోసం, భవిష్యత్తును సంరక్షించుకునేందుకు వైద్యులను సంప్రదించాలని కోరారు.

ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ & చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి, గైనకాలజీ, లాప్రోస్కోపీ & రోబోటిక్ సర్జన్ డాక్టర్ జాస్మిన్ రాథ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా సాధారణం అన్నారు. కానీ శరీరంలో మార్పులను గమనించడం, నివారణా చర్యలు తెలుసుకోవడం, ఏటా వైద్య పరీక్షలు చేయించుకోవడం, స్క్రీనింగ్‌లో పాల్గొనడం ద్వారా మన ఆరోగ్యంపై గొప్ప ప్రభావం చూపించగలం అన్నారు. ఈరోజే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమమైన నిర్ణయం అవుతుందన్నారు.

### హైదరాబాద్‌లో PMJ జ్యువెల్స్ ఆధ్వర్యంలో

## అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శన

### -మార్చి 7 నుండి మార్చి 9 వరకు జరిగే 3 రోజుల పాటు జరగనున్న ప్రదర్శన...
### -ఇంతకు ముందు చూడని 20 వేలకు పైగా హస్తకళా డిజైనర్ ఆభరణాల ప్రదర్శన...





హైదరాబాద్, మార్చి 7 (ప్రజా కలం ప్రతినిధి)

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయినటువంటి PMJ జ్యువెల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బంజారా హిల్స్‌లోని తాజ్ కృష్ణలో హైదరాబాద్‌లో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించింది. ఈ సందర్భంగా PMJ జ్యువెల్స్ ఆధ్వర్యంలో ప్రతీక్ జైన్, జూబ్లీహిల్స్‌లోని PMJ జ్యువెల్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ హెడ్, చక్రపాణి, స్టోర్ మేనేజర్, హిమాయత్‌నగర్, పాండు గౌడ్, స్టోర్ మేనేజర్ చందానగర్ మరియు తదితర ప్రఖ్యాత వ్యక్తులు, ఆభరణాల ప్రియులు పాల్గొన్నారు. అంతేకాకుండా నగరంలోని ప్రఖ్యాత సామాజికవేత్తలు ఈ ప్రదర్శనకు హాజరయ్యారు.

మార్చి 7న ప్రారంభమైన ఈ రోజుల ప్రదర్శన మార్చి 9 వరకు కొనసాగుతుంది. ఆభరణాల ప్రదర్శనలో 20000ం పైగా PMJ యొక్క అత్యుత్తమ హ్యాండ్ మేడ్ డిజైనర్ ఆభరణాల శ్రేణిని ప్రదర్శిస్తుంది. ఈ ప్రదర్శన హైదరాబాద్‌లో ఇప్పటివరకు అతిపెద్ద వివాహ, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనగా నిలుస్తోంది. వివాహ ఆభరణాలు, హాఫ్ సారీ ఆభరణాలతో పాటు.., ఈ ప్రదర్శనలో రోజువారీ దుస్తులు, ఫెస్టివల్ క్రియేషన్‌లు కూడా ప్రదర్శించబడతాయి, ఇవి ఈ సీజన్‌కు మాత్రమే కాకుండా ఆఫీసు, పార్టీలతో పాటు సాధారణ దుస్తుల్లో కూడా ఉపయోగించబడతాయి.

ఈ ప్రదర్శనలో ప్రత్యేకంగా క్యూరేట్ చేయబడిన మరియు విలక్షణమైన బ్యూటీ డిజైన్‌లు ప్రదర్శించబడతాయి, ఇవి కాలాతీత సంప్రదాయాన్ని సమతుల్యం చేయడంతో పాటు తాజా, ఫ్యాషన్ డిజైన్‌లను ప్రతిబింబిస్తున్నాయి. వజ్రాలు, బంగారం, పోల్కీ సాలిటైర్‌లలో విస్తృత శ్రేణి డిజైన్‌లతో.., ఈ ప్రదర్శనలో సాంప్రదాయ డిజైన్‌లు మొదలు ఆధునిక హంగుల వరకు సమకాలీన సౌందర్యంతో అలరిస్తున్నాయి.

ప్రదర్శన ప్రారంభోత్సవం సందర్భంగా PMJ జ్యువెల్స్ ప్రతీక్ జైన్, జూబ్లీహిల్స్‌లోని PMJ జ్యువెల్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ హెడ్, తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..., "తాజ్ కృష్ణలోని మా ప్రదర్శనలో ఇంత ప్రత్యేకమైన ఆభరణాల ప్రదర్శనను నిర్వహించడం మాకు సంతోషంగా ఉంది. వధువులు, తోడి పెళ్లికూతుళ్లు, హాఫ్ సారీ వేడుకలను జరుపుకునే యువతులు, బంధువులు.. ఇతర ఆభరణాల ప్రియులు ఈ ప్రదర్శనను సందర్శించాలి. PMJ జ్యువెల్స్ యొక్క ప్రతి ఆభరణాం భారతదేశంలో రూపొందించబడింది., సంప్రదాయం మరియు ఆధునికత యొక్క సమన్వయంతో అత్యంత ప్రేమ, అభిరుచితో మేము ప్రదర్శించే డిజైన్‌లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన హస్తకళ నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయి. సెలబ్రేషన్స్ సీజన్ అనేది ఆభరణాల ప్రియులు తమ ప్రత్యేక సందర్భాలలో అత్యుత్తమ ఆభరణాలను కొనుగోలు చేయడంలో సరైన ఎంపికలు చేసుకోవడానికి అనువైన సమయం. ఇక్కడ ప్రదర్శించబడే డిజైన్లు అత్యుత్తమ నాణ్యతతో ఉంటాయి. ఈ ప్రదర్శనలో ప్రతి సందర్శకుడు మా తాజా అద్భుతమైన డిజైన్లన విలాసవంతమైన వైభవాన్ని ఆస్వాదిస్తారని" తెలిపారు. PMJ వ్యాపారంలో కొత్త ప్రమాణాలను సృష్టించడంలో, ప్రజలను ప్రేరేపించడంలో, హస్త కళను ప్రోత్సహించడంలో పరిశ్రమలో ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదర్శన ఆభరణాల ప్రియులను గతంలో ఎప్పుడూ చూడని, అద్భుత సృష్టిని వీక్షించడానికి మరియు కొనుగోలు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది.

# నిర్వీర్యమవుతున్న చట్టాలను పరిరక్షించుకోవాలి

### -కార్మిక సంఘం జాతీయ నాయకులు ప్రసాద్







హైదరాబాద్, మార్చి 7 (ప్రజా కలం ప్రతినిధి)

కార్పొరేట్ కబంద హస్తాల్లోకి వెళ్లిన మీడియాను, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను రక్షించుకోడానికి ఉధృతంగా జర్నలిస్ట సంఘాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ కార్మిక సంఘ జాతీయ నాయకులు పి. ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్ గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అధ్యక్షతన 'జర్నలిజం– వృత్తి సంఘం' అనే అంశంపై, 33 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులకు ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన ఈ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి ఎంతో ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం మీడియా రంగంలో వస్తున్న మార్పులపై జర్నలిస్ట్ సంఘం వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మునుముందు జిల్లా, మండల స్థాయిలో సైతం జర్నలిస్టులను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మీడియా పూర్తిగా బడా కార్పోరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అక్షర జ్ఞానాన్ని అందించి వేతనాలు పొందిన జర్నలిస్టులు తదనంతరం వార్తలు పంపి టిప్స్ పొందే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు యాజమాన్యాలు విధించే టార్గెట్స్ కనుగుణంగా యాజమాన్యాలకే జర్నలిస్టులు డబ్బులు ఇచ్చే దుస్థితి ఏర్పడిందన్నారు. యాజమాన్యాల టార్గెట్లతో మండల, డివిజన్ స్థాయిలో పనిచేసే జర్నలిస్టులు బెదిరిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందన్నారు. విధి నిర్వహణలో సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ పరాయికరణ నుండి బయట పడాల్సిన అవసరం ఉందని సూచించారు. సమాజంలో మళ్లీ పాత్రికేయుల పాత్ర కీలకమైన పరిస్థితులు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని, ఉత్తమ పౌరులుగా జీవించాలని ఆయన సూచించారు.

**మారుతున్న చట్టాలతో జాగ్రత్త –కె.శ్రీనివాస్ రెడ్డి**

మారుతున్న చట్టాలతో ప్రతి జర్నలిస్టు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐజేయూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమించి జర్నలిస్టుల సంక్షేమం కోసం సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం మార్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 44 చట్టాలు ఉండగా 29 చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చిందన్నారు. కొత్త చట్టాలు అన్నీ కూడా వేల కోట్ల పెట్టుబడిదారుల యజమానులకు అనుకూలంగా తయారు చేసినవేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కొత్త చట్టాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో సంఘ కార్యకలాపాలను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే మానవీయంగా ఆలోచించి ఖండించాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై ఉంటుందన్నారు. సంఘ ప్రయోజనం, ప్రతిష్టను దెబ్బతీసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించారు. సంఘం బాధ్యుల పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలకగా, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.రాములు, ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బి.సంపత్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వి.యాదగిరి, కె.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిరణ్, ఏ.రాజేష్, రాజేశ్వరి, డి.జి.శర్మ, ఎలగందుల రవీందర్, కె. రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ మార్చ్ 7( ప్రజాకలం )
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (08.03.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 1100 నుండి 1130 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు రేణుక ఎల్లమ్మ, మక్త విలేజ్, సాయి శ్రీ గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రంలో గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనుగుడం విలేజ్, 2 బి హెచ్ కే మధ్యాహ్నం1300 నుండి 1330 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఇన్ఫోసిస్ హాస్టల్, సరినియా హిల్స్, శివాలయం టెంపుల్ ఏరియా, పోచారం విలేజ్, అన్న నగర్, టు బి హెచ్కె నాగారం, టీవీ కన్స్ట్రక్షన్స్, అగపే ఆర్ఫనేజ్. మధ్యాహ్నం1400 నుండి 1430 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయసాయి ఎంక్లేవ్. మధ్యాహ్నం 1500 నుండి 1530 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఆర్జికే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరెల్డ్ హైట్స్, సూర్య నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## అనాధ పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్పొరేటర్ రోజాదేవి

కూకట్ పల్లి, మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:
వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో నాయశ్రీ ఫౌండేషన్ కు సంబంధించిన అనాధ పిల్లలతో మరియు స్థానిక నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా కార్పొరేటర్



మాట్లాడుతూ తన జన్మదినం ను నయశ్రీ ఫౌండేషన్ కి సంబంధించిన అనాధ పిల్లలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఫౌండేషన్ వారు అనాధ పిల్లలను చేరదీసి దాతల సహకారంతో వాళ్ళని స్కూల్లో చేర్పించి చదివించి వాళ్ళ కుటుంబ సభ్యుల లాగా వాళ్లను చూసుకుంటున్నందుకు అభినందనియమని అన్నారు. అనంతరం నాయశ్రీ ఫౌండేషన్ వారికి ఫ్యాన్లను విరాళంగా ఇవ్వడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి, మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:
సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘం సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మూసాపేట వై జంక్షన్ వద్ద



గల అభినందన్ గ్రాండ్ హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు అరుణ ను ఆయన అభినందించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07.
విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో సహస్ర, ఎంఈఓ సాకేత్, ప్రధానోపాధ్యాయులు పవన్ ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు మైథిలి, స్వామి, సందీప్ ఉపాధ్యాయులుగా వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు.

# నిరుపేదల ఆదుకోవడమే లక్ష్యం.

**చేసేది చిన్న అంగన్వాడి ఉద్యోగం ప్రజాసేవలో మిన్న.**

**ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ సుల్తాన ఉమర్.**





సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07.
ఆపద ఇక్కడ ఉంటే అంబులెన్స్ వేగంతో అక్కడ ఉంటారు. మానవత్వం బ్రతికించడానికి నిత్యం కృషి చేస్తారు. అనాధలు, నిరుపేదలను చూస్తే చలించిపోయే గుండె వారిది. నేనున్నానంటూ అక్కున చేర్చుకుని పిడికెడు గుండె ధైర్యాన్ని నూరిపోసి మనోధైర్యాన్ని కల్పిస్తారు. చేసేది చిన్న అంగన్వాడి ఉద్యోగం నిరుపేదలకు సేవ చేస్తూ అందరి కంటే మిన్నగా నిలుస్తున్నారు. ఎంతోమంది నిరాశ్రయులకు పెద్ద దిక్కుగా మారి మనోధైర్యాన్ని కల్పిస్తూస్తున్నారు. తల్లిదండ్రులను పిల్లలు వదిలేసి వృద్ధాశ్రమంలో తల్లిదండ్రులకు పిల్లలు భారమై చెత్తకుప్పలలో అనాధ ఆశ్రమాలలో పిల్లలను వదిలేస్తున్న కాలంలో అలాంటి వారి ఆలనాపాలనా చూసుకుంటారు. ఆపదని అర్ధరాత్రి తెలిసిన ఆలోచించకుండా తమ వంతు సహకారం అందిస్తారు. ఇలాంటి వ్యాఖ్యలకు నిదర్శనమే ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకులు, సుల్తాన ఉమర్ దంపతులు.. మహమ్మద్ సుల్తానా ఉమర్ ఈ పేరు దౌల్తాబాద్, రాయపోల్ మండలతో పాటు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా తెలియనివారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. మహమ్మద్ సుల్తానా ఉమర్ దంపతులది ఇందుప్రియాల్ గ్రామం, దౌల్తాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా సొంత ఊరు. వీరిది సాధారణ మధ్యతరగతి కుటుంబం. సుల్తాన ఉమర్ 2008 సంవత్సరం నుండి అంగన్వాడి టీచర్ గా ఇందుప్రియాల్ సొంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. సుల్తాన భర్త మహమ్మద్ ఉమర్ గజ్వేల్ లో మెకానిక్ గ్యారేజ్ నడుపుకుంటూ నలుగురి యువకులకు జీవనోపధి కల్పిస్తున్నారు. వీరి సంపాదనలో సగం డబ్బు ప్రజా సేవాకే ఖర్చు చేస్తుంటారు. ఎన్ని కష్టాలలో ఉన్న సహాయం కోసం మన దగ్గరికి వచ్చిన వారికి మన వంతు సహాయం అందించాలని సుల్తాన తండ్రి మహమ్మద్ యూసుఫ్ మియా మాటలను స్ఫూర్తిగా తీసుకుని 2019 సంవత్సరం నుండి ప్రజా సేవా కార్యక్రమాలు మొదలు పెట్టారు. అలా మొదలైన వీరి సేవ కార్యక్రమాలు ఏ ప్రాంతమని తేడా లేకుండా వారికి తోచిన సహాయం అందజస్తూన్నారు. అనాధలకు, నిరుపేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకుంటారు. అనాధ పిల్లల విద్యాభ్యాసం కోసం సహకారం అందజేస్తారు. 2020 సంవత్సరంలో కరోనా ప్రపంచాన్ని కుదిపేసి ఎంతోమంది జీవన స్థితిగతులను మార్చడమే కాకుండా అనేక మంది ప్రాణాలను బలితీసుకుంది. ఎంతో మంది నిరుద్యోగులగా మారిపోయారు. అలాంటి పరిస్థితులలో గ్రామాలకు కనీసం ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మనుషులను రానివ్వలేని పరిస్థితుల్లో ఆకలితో అలమటించి ఎంతో మంది చనిపోయారు. సొంత కుటుంబ సభ్యులే దగ్గరికి రావడానికి సాహసం చేయలేని పరిస్థితులలో కరోనా పేషెంట్ లకు భోజనం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఉమర్ సుల్తానా దంపతులు. అత్యవసర సమయంలో క్షణాలలో ఎక్కడ ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్లి క్షతగాత్రులను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలను రక్షిస్తారు 108 వాహన డ్రైవర్స్, సిబ్బంది. అలాంటి ప్రాణదాతలు కరోనా కష్టకాలంలో ఘనంగా సన్మానం చేసి బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే జర్నలిస్టులు అంటేనే నిరంతరం జనం కోసం పని చస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రపంచానికి సమాచారాన్ని తెలియజేస్తారు. చాలీచాలని జీతాలతో సమాజం పట్ల బాధ్యతగా పని చేస్తారు. కరోనా కాలంలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల జర్నలిస్టులకు ఘనంగా సన్మానం చేసి, బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మీరు లేకుంటే ప్రపంచానికి సమాచారం తెలియదని నిరంతరం ఉదయించే సూర్యుడులాగా సమాజం కోసం పని చేయాలని ప్రోత్సహించారు. అలాగే నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు తీర్చడం కోసం ఆర్.వి.ఎమ్ లక్ష్మక్కపల్లి ఆస్పత్రి సహకారంతో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 1000 మందికి బస్ సౌకర్యం కల్పించి గుండె, మూత్రపిండాలు, కంటి ఇలా అన్ని రకాల శస్త్రచికిత్సలు ఉచితంగానే చేపించారు. అలాగే అత్యవసర సమయంలో రక్తం చాలా అవసరం. ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితి రాకుండా రక్త దానం చేయాలని యువకులకు అవగాహన కల్పిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించారు. స్వయంగా సుల్తాన 20 సార్లు రక్తదానం చేశారు. నేటి రోజులలో పుట్టినరోజు, పెళ్లి రోజు వేడుకలు అనగానే హంగు ఆర్భాటాలతో పార్టీలు, విందులు, చిందులతో ఉత్సాహంగా ఎన్నో డబ్బులు ఖర్చు చేసి నిర్వహిస్తుంటారు. కానీ వీరి పిల్లల పుట్టిన రోజు వేడుకలకు నిరుపేద ప్రజలకు అనాధ పిల్లలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహకారం అందజేస్తూ ఆదర్శంగా వేడుకలు జరుపుకుంటారు. సేవా కార్యక్రమాలు చేయడానికి అధికారం పదవులు అవసరం లేదని కాస్త మానవత్వం ఉంటే చాలు అంటారు. మనుషులుగా పుట్టినప్పుడు ఉత్త చేతులతో వచ్చామని రేపు చనిపోయినప్పుడు ఉత్త చేతులతో వెళ్ళిపోతాం. బతికినన్ని రోజులు మానవత్వం మరిచిపోయి స్వార్థంతో ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సంపాదనలో పరిగెడుతూ యంత్రాలలాగా జీవిస్తున్నారు నేటి మనసులు. సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నప్పటికీ పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. కోటీశ్వరుడు ఇంకా కోటీశ్వరులుగా, పేదవాడు మరింత పేదవాడుగా మారుతున్నారు. ఇలాంటి పరిస్థితి మారాలని ఈ మా చిరు ప్రయత్నం కొనసాగిస్తున్నామని ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు మహమ్మద్ సుల్తానా ఉమర్ దంపతులు.

-నిరుపేదలకు సేవ చేయడమే నిజమైన సంతృప్తి...

ఎన్ని డబ్బులు ఎన్ని ఆస్తులు హోదా సంపాదించిన తమ వెంట తీసుకెళ్లలేమని వాటిని సంపాదించిన లేని సంతృప్తి అనాధలకు నిరుపేదలకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి కలుగుతుంది. మన ద్వారా సహాయం పొందిన పేదల కళ్ళల్లో ఆనందం వారి ముఖంలో చూసే చిరునవ్వే కోట్ల విలువ చేసే ప్రేమాభిమానాలను కలిగిస్తుంది.

మన ద్వారా సహాయం పొందిన వారు జీవితాంతం విశ్వాసంతో గుర్తుపెట్టుకొని మనకిచ్చే ఆశీర్వాదాలు ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతాయని మేము సంపాదించే సంపాదనలో అధిక మొత్తం ప్రజాసేవకే ఉపయోగిస్తాం.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07. రాయపోలు మండల పరిధిలోని అనాజిపూర్ గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీని రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనాజీపూర్ గ్రామ అధ్యక్షులుగా సంజీవ్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జాను, కోశాధికారిగా అనిల్, సలహాదారులుగా కేశవ్, కార్యవర్గ సభ్యులుగా పరశు రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాదిగ సోదరులు తమ జాతి కోసం పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంతోష్, సీనియర్ నాయకులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ

గజ్వేల్ :07 మార్చ్ 2025 ( ప్రజాకలం ప్రతినిధి)
గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పార పంపిణీ శుక్రవారం 248 రోజుకు చేరుకుంది. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ నీరజ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారామ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమని, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు



మల్లేశం గౌడ్ పెళ్లిరోజు సందర్భంగా వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ సంజయ్ గుప్తా, దొంతుల సత్యనారాయణ, డాక్టర్ నరసింహులు డాక్టర్ కుమారస్వామి, లయన్ మల్లేశం గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ముస్తాబైన వీరభద్ర స్వామి దేవాలయం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07.
రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో ప్రసన్న వీరభద్ర ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గంగాధర్ తెలిపారు. మొదటిరోజు శనివారం పుణ్య వాచకము, అఖండ దీపారాధన, అంకుర ఆరోపణ, గణపతి హెూమము పూర్ణహుతి, రుత్విక్వర్ణన. రెండవ రోజున ఆదివారం అన్నపూజ, ఆకుల పూజ సాయంత్రం ఉమామహేశ్వర కళ్యాణం, పొన్నసేవ, సుంకు, భద్రకాళి ఆవాహనము. మూడవరోజు సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు స్వామివారి రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు గంగాధర్ తెలిపారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు...

**- కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు వాసవి గౌడ్**

ఎల్లారెడ్డి మార్చ్ 07 ప్రజా కలం ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వాసవి గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు నేటి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాళ్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళలకు తాగునీటి కష్టాలను దూరం చేసేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రతి గ్రామంలో బోరు వేయించడం జరిగిందని, మహిళ సాధికారత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామాల మహిళా అధ్యక్షురాళ్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, నాయకులు ఆశమొల్ల సాయిబాబా తదితరులున్నారు.

## తాను చదువుకున్న పాఠశాలకు కుర్చీలు అందజేసిన కాంగ్రెస్ యువ నేత

ఎల్లారెడ్డి మార్చి 7 ప్రజా కలం ప్రతినిధి : తాను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు తన వంతు సహాయంగా కుర్చీలను అందజేశాడు ఓ కాంగ్రెస్ పార్టీ యువనేత. ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమొల్ల సాయిబాబా తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం తనవంతు సహాయంగా



కుర్చీలను అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే తపనతో ఉపాధ్యాయులకు కూర్చునేందుకు వీలుగా కుర్చీలను అందజేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పాఠశాలకు కుర్చీలు అందజేసిన సాయిబాబాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో భగలాముఖి అమ్మవారి మాస అష్టమి పూజ

ఎల్లారెడ్డి మార్చ్ 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీ ఆర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న బగలాముఖి పీఠంలో శుక్రవారం అమ్మవారి మాస జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా అష్టమి పూజ వేడుకలు



నిర్వహించినట్లు పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ తెలిపారు. పీఠంలో కొలువు తీరిన భగలాముఖి అమ్మవారికి ఉదయం నుండి వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంత రం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, మధ్యా హ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి పటేల్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ పూజ కార్యక్రమానికి రాష్ట్రం లోని వివిధ జిల్లాలు, మండలాలకు చెందిన భక్తులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో రేవంత్ అప్ప, సంతోష్ , శైలేందర్ , శివ, నంగూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిమాయి పూలే ఇంట్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 07:

మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం పూణే సిటీ బిడేవాడ లోని పూలే దంపతుల ఇంట్లో తెలుగు ప్రజలు ఘనంగా జరిపారు. ఆమె విగ్రహానికి పూలమాల వేసి తెలుగు మహిళ నేత్రి భారతి బేగరి మాట్లాడుతూ సావిత్రిమాయి పేరున మహిళ దినోత్సవం జర్పడంలో సార్ధకత ఉందన్నారు. బ్రాహ్మణ విధవ స్త్రీలను గుండు చేసే దుర్మార్గాన్ని ఆపడానికి మంగలి కులస్తులచే స్ట్రైక్ చేయించి విజయం సాధించిన స్త్రీజాతి ఆత్మగౌరవ వనిత. అనాథ పిల్లల కోసం వసతి గృహం, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం విద్యార్థులకు హాస్టల్స్ నిర్మించిన విద్య దేవత సావిత్రిమాయి. తన తల్లి ఊరి చుట్టుప్రక్కల (సాతర జిల్లా పంచకృటిలో) స్కూల్స్ ప్రారంభించిన నిజమైన విద్యవేత్త. భర్త జ్యోతిరావు మరణానంతరం "సత్యశోధక్ సమాజ్ సంఘాని"కి నాయకత్వం వహించిన సామాజిక రాజకీయ ఉద్యమరాలు. సశాడ్ సభకు ఆమె అధ్యక్షత వహించి, పలు సామాజిక రాజకీయ హక్కుల తీర్మానాలు చేసి, బ్రిటిష్ ప్రభుత్వానికి అందజేశారు. భారతీయ "మహిళలు ఇంటి గడప దాట కూడదని" నిర్బంధించిన "బాపనోళ్ల మనుస్మృతి"ని కాలుతో తన్ని తాము సమాన అధికారాలకు యోగ్యులమనే మహత్తర సందేశం ఇచ్చిన సావిత్రి తల్లికి జేజేలు అంటూ భారతి కొనియాడారు. మరో నాయకురాలు మమత మాలజీ మాట్లాడుతూ ఆమె ఆశయాల్ని ప్రత్యక్షంగా అమల్లో పెట్టడమే నిజమైన మహిళ దినోత్సవం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు నేతలైన మోగలప్ప దంగర్, కాశీనాథ్ పూజారి, పెంటయ్య దంగర్, కాశీనాథ్ కోట్ల, మోహన్ కోళి, శంకర్ దంగర్, శంకర్ సుగ్నోలు, నర్సప్ప దంగర్, నారాయణ కోట్ల, మంగలి రాములు, నర్సప్ప కోళి. హనుమంత దంగర్, ఎల్లమ్మ బేగరి, నర్సమ్మ బేగరి, నాగరత్న, జ్ఞానమ్మ, జయశ్రీ, గజ్జల శ్రీనివాస్ పద్మశాలి, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.



# జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

## జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి డాక్టర్లను కోరిన : ఎంపీ అర్వింద్.

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 07 (ప్రజా కలం)

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని , దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేమ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే గ్రామీణ ప్రాంత ప్రజలకి ఆరోగ్య వైద్య సేవలు : ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 07 (ప్రజా కలం)

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది అని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అంకాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం స్టల పరిశీలన చేశారు. చిన్న చిన్న చికిత్సలకు వైద్యం పొందడానికి సులువుగా ఉంటుంది అని చుట్టుపక్కల ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది అని అతి త్వరలో ఆరోగ్య కేంద్రానికి నిధులు మంజూరు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరిక, మండల సర్వేయర్ రత్నాకర్, అర్ ఐ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం-డాక్టర్ సోమ శ్రీకాంత్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ మార్చి 07 (ప్రజా కలం)

క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదని, మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సోమ శ్రీకాంత్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాంబాకును అధికంగా సేవించడంతో 55 ఏళ్ల వ్యక్తి మౌత్ క్యాన్సర్‌కి గురై, చివరి దశలో చికిత్స కోసం హైదరాబాదులో సంప్రదించాడని తెలిపారు. దవడను తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేయాల్సి వచ్చిందని, అయితే ప్రారంభ దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ పూర్తిగా నయం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ మేనేజర్ నర్సింహా రెడ్డి, శ్రీరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.







# జీవన్ రెడ్డి జన్మదిన సందర్బంగా సేవా కార్యక్రమలు మరియు ప్రత్యేక పూజలు:

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ
మార్చి 07 ( ప్రజా కలం )

ఆర్మూర్ పట్టణంలోని సిద్ధుల గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జీవన్ రెడ్డి యొక్క ఆరోగ్యవంతమైన జీవితం కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రార్థనలు చేశారు. మామిడిపల్లిలోని తపస్వీ స్వచ్చంద సేవా సంస్థ లో బి ఆర్ ఎస్ కార్యకర్తలు అనాధ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలు జరిపి, వారికి స్వీట్లు, బహుమతులు అందజేశారు. జిల్లా యువజన నాయకుడు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసరు. బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్ రావు, నగర మాజీ మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్ శేఖర్, కోత్తూర్ లక్ష్మారెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, సిర్ప రాజు, చింత మహేష్, యువజన నాయకుడు అభిలాష్ రెడ్డి, తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి :

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ముదస్సర్ అలీ
మార్చి 07 (ప్రజా కలం)

మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబడుచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు. ఈరోజు నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని జ్ఞానాన్ని పొందాలని సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడులు, అత్యాచారాలు నివారణకై చట్టాల మీద అవగాహన పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ గారు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశా లత, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి, న్యాయమూర్తులు కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వసంతరావు ట్రెజరర్ దీపక్ లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్ మహిళా న్యాయవాదులు కవితా రెడ్డి, నీరజ, పరిపూర్ణా రెడ్డి, రజిత, మానస, అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో చింతల్ డివిజన్, నెహ్రూ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాళ్లకు సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ బృందం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి జె. జెమిని కుమారి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సొసైటీ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఏంఎల్ఓ రమేష్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, సొసైటీ కోశాధికారి మైసా దేవి, సభ్యులు సాజిత్, అమర్, విద్యార్థి నాయకులు సాయి కుమార్ పంతుల, దాత ఏ ఏం ఎస్ స్కూల్ సైయద్ ఇమ్రాన్, ఉపాధ్యాయ బృందం నాగమణి, రాజమణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలపై అధికారులు స్పందించరా...?

## -వ్యవసాయ భూముల్లో అక్రమంగా గెస్ట్ గౌస్ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా....!

## -నాగిశెట్టి పల్లి గ్రామంలో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తయిన చర్యలు శూన్యం



శామీర్ పేట్ / మార్చ్ 07 ( ప్రజా కలం ప్రతినిధి ) :

పలు పత్రికలో అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం జరుగుతుంది అని ప్రచురితమైన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం నాగిశెట్టి పల్లి గ్రామ పరిధిలో వ్యవసాయ భూమిలో దర్జాగా అక్రమ గెస్ట్ హౌస్ భారీ ఎత్తున నిర్మించారు. దీనికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అని గతంలో గ్రామ కార్యదర్శి చెప్పారు. ఇంత వరకు ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడం లో దీని వెనుకాల ఏవరు ఉన్నారో అని పలువురు చేర్చించుకుంటున్నారు. జిల్లా అధికారుల దృష్టికి వెళ్లిన పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణల పై చెర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మౌలిక వసతుల కల్పనతోనే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

## - బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.



ప్రజాకలం/ జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో 126 - జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ - ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడు తూ...మౌలిక వసతుల కల్పనతోనే సమాగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లా పూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబుగౌడ్, విఠల్‌రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



అడ్డగూడూరు /మార్చి 07 (ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ రాచకొండ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సుధీర్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శుక్రవారం రోజున అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ సందర్శించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నామని, సైకిల్ పెట్రోలింగ్ వంటి విధానాల ద్వారా స్థానిక ప్రజలతో మమేకమై సైబర్ సెక్యూరిటీ,రోడ్ సేఫ్టీ,డ్రగ్ అవేర్నెస్, మహిళా భద్రత వంటి అంశాల మీద ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు,సిబ్బంది మరియు మహిళా సిబ్బందికి ప్రత్యేక వసతులతో కూడిన అత్యాధునిక నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని, ఇప్పటికే భవన నిర్మాణానికి సంబంధించిన స్థలం కేటాయింపు పూర్తయిందని, త్వరలోనే నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను,కేసుల దర్యాప్తు ప్రగతిని పరిశీలించడంతో పాటు రిసెప్షన్,పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర, ఐపీఎస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

## : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ లోని సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసంధ ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.... మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇళ్లు మాత్రమే అభివృద్ధి చెందుతుందని, అదే ఒక మహిళ చదువు ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహదపడుతుందని, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిం చినపుడే దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్, గాజుల సుజాత, విజయలక్ష్మీ, నాయకులు సాంబశివా రెడ్డి, ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొండం నాగరాజు



తుర్కపల్లి, మార్చి 07(ప్రజా కలం ప్రతినిధి)

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా తుర్కపల్లి మండలానికి చెందిన కొండం నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## 28 తేదీన తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు




భూదాన్ పోచంపల్లి మార్చ్07, (ప్రజా కలం ప్రతినిధి):జిల్లా వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని, పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం ఈనెల 28న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.

శుక్రవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటి సమావేశం పత్తి బిక్షపతి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో కీలకమైన బస్వాపూర్ రిజర్వాయర్, గంధంమల్ల రిజర్వాయర్, కాలువల నిర్మాణము ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్నదని ఉన్నారు. బస్వాపురం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందో కూడా ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లాలో 9 మండలాలకు పైగా మూసీ జల కాలుష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళన, జల కాలుష్య నివారణ కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మూసీ ప్రక్షాళనకు, జలాల శుద్ధికరణకు ఎస్టిపి పాంట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా గుర్తించ లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు వ్యక్తిగత సమస్యలైన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో లింకు రోడ్లు, కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం, ఇండ్ల స్థలాలు, గ్రామాలకు బస్సు, మురికి కాల్వల నిర్మాణం ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి మార్చి 28న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి , మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందల జ్యోతి మండల కమిటీ సభ్యులు నెల్లిగంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## "జగన్మోహినిగా సమ్మోహితులను చేసిన యాదాద్రి లక్ష్మీనరసింహుడు

### "నేడు వైభవంగా తిరు కళ్యాణ వేడుక ......."





**యాదగిరిగుట్ట, మార్చి 7 ( ప్రజా కలం ప్రతినిధి )**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వేద పారాయణాల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. వివిధ అలంకరణలలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి యాదాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది . ఏడు రోజులు పూర్తి చేసుకున్నబ్రహ్మోత్సవాలలో స్వామి ఏడో రోజున జగన్మోహినిగా దర్శనమిచ్చి అందరినీ సమ్మోహితులను చేశారు.ఇక రాత్రి వేళ అశ్వవాహన సేవలో స్వామి యాదాద్రి తిరువీధుల్లో ఊరేగారు. ఆ దివ్య మంగళ రూపాన్ని చూడటానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. జగన్మోహినీ అలంకరణలో చేసిన నారసింహుడు జగన్మోహినీ అలంకరణలో సమ్మోహితులను చేసిన నరసింహుడు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో



భాగంగా ఏడవ రోజు శుక్రవారం రోజు స్వామివారు జగన్మోహిని అవతార అలంకార సేవలో అశ్వవాహన రూఢుడై భక్తులను పులకింపచేశారు. ఉ. 11 గంటలకు స్వామివారికి జగన్మోహినిగా అలంకార సేవ, రాత్రి 9 గంటలకు ఆశ్వవాహన సేవలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. క్షీరసాగరమథనంలో ఉద్భవించిన అమృతాన్ని లోకహితం కోసం రాక్షసులకు అందకుండా చేసేందుకు జగన్మోహిని రూపం దాల్చిన శ్రీమహావిష్ణువు సుర, అసురులను సమ్మోహనం చేసి యోగ్యులైన దేవతలకు అమృతాన్ని అందించారు. జగన్మోహిని రూపంలో అలంకృతులైన లక్ష్మీనరసింహుడు ధర్మానుసారం నడిచేవారికి అండగా ఉంటానంటూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు నందీగల్ నరసింహాచార్యులు, యాజ్ఞికులు అలంకార సేవలను నిర్వహించి వాటి విశేషాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు, ఈవో భాస్కరరావు దేవస్థానం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ భారం ఆమే ఆధారం...







సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07. విధి ఆడిన వింత నాటకంలో ఆమె ఒంటరి అయింది. అంతా సాఫీగా సాగుతున్న తరుణంలో భర్త అకాల మరణంతో కుటుంబ భారం ఆమె భుజాలపై పడింది. ఇద్దరు పిల్లలను చదువుకు దూరం కాకుండా కాపాడుకొని, మరో విధి వంచిత బాలికను కూడా చేరదీసి అండగా నిలబడింది.

తల్లిదండ్రులను కోల్పోయిన తన అక్క కూతురుని దత్తత తీసుకొని ఆమెను ఉన్నత విద్య చదివించి కూతురుకి పెళ్లి చేసింది తన ఇద్దరి కుమారులను 2వ కుమారడు డిగ్రీ కంప్లీట్ అయంది. రెడవ కుమారుడు పాల్ టెక్నిక్ చదువుతున్నాడు. విరి పోషణకు వ్యవసాయమే ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. తమకు ఉన్న ఐదు ఎకరాలతో పాటు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకొని తన రక్తాన్ని ధారపోస్తూ వ్యవసాయం చేసుకుంటూ పిల్లలను జీవితంలో ఉన్నత స్థానాలను చేర్చడానికి ఆ తల్లి పెద్ద సాహసమే చేస్తుంది. భర్తను కోల్పోయిన బాధ, పిల్లలను జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపరచాలని సంకల్పం మరోవైపు అన్ని బాధలు మోస్తూ కూడా ముందుకు సాగుతున్న ఓ ధీర మహిళ కథ మహిళా దినోత్సవ సందర్భంగా దౌల్తాబాద్ మండలం మొహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన కావేటి శివరాజమ్మ భర్త కిష్టయ్య 2018న గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలోకి నెట్టబడింది.

భర్త జీవనాధారంగా నమ్ముకున్న వ్యవసాయాన్ని శివ రాజమ్మ కూడా నమ్ముకుని ముందుకు సాగింది. వ్యవసాయమే జీవన ఆధారంగా పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యంగా ముందుకు సాగింది. వ్యవసాయ పనులు అన్నీ తానే స్వయంగా చేసుకుంటూ చెమట చుక్కలు చిందిస్తూ పొలంలో సిరుల పంటలు పండించింది. పిల్లల భవిష్యత్తు కోసం ఎడతేగని యుద్ధం చేసి పిల్లలను ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా కృషి చేసింది. ఇలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగడమే తన విజయం వెనుక రహస్యమని శివరాజ అమ్మ చెబుతోంది.

## సృష్టికి మూలం మగువ

### - ఓ మహిళ నీకు వందనం

### - నేడే అంతర్జాతీయ మహిళా దినోత్సవం...



ఎల్లారెడ్డి మార్చి 07 ప్రజా కలం ప్రతినిధి : ఇల్లు చూసి ఇల్లాలని చూడమన్నారు పెద్దలు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ సక్సెస్ అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్ లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అవును యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు. తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు. అంతేకాదు సమాన వేతనం, పని హక్కుల కోసం నాయకత్వం వహించారు. ఈసారి ఈ ర్యాలీలలో పది లక్షల మందికి పైగా పాల్గొన్నా రు. తరువాత 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. ఆ ఆలోచన ఆమోదించబడింది.

**యూరోపియన్ దేశాలలో మొదటిసారి మహిళా దినోత్సవ నిర్వహణ...**

ఈ మహిళా దినోత్సవాన్ని మొదటి సారిగా 1911లో అనేక యూరోపియన్ దేశాలలో జరుపుకున్నారు. అయితే ఐక్యరాజ్య సమితి అధికారికంగా 1975 లో మహిళా దినోత్సవాన్ని జరపడం ప్రారంభించింది. రెండు సంవత్సరాల తరువాత 1977లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సభ్య దేశాలను మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా ప్రకటించమని ఆహ్వానించింది. ఆ విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రత్యేక మహిళా దినోత్సవాన్ని అప్పటి నుంచి మార్చి 8వ తేదీన జరుపుకోవడం మొదలు పెట్టారు.

**2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత**


ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక థీమ్‌తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇతి వృత్తం క్రియాశీలత. ఈ సంవత్సరం థీమ్ మహిళలు, బాలికల హక్కులు, సమానత్వం, సాధికారతపై ఆధారపడి ఉంటుంది. అంతే కాదు ఇది మహిళల జీవితాలను మెరుగుపరచడానికి, వేగవంతమైన పురోగతికి పిలుపునిస్తుంది. ఇది మహిళలకు సాధికారత కల్పించడానికి, సమాన అవకాశాలను అందించడానికి.. వివక్షను తొలగించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను, ప్రభుత్వాలను, సంస్థలను ప్రేరేపిస్తుంది. అంతేకాదు ఈ ఏడాది థీమ మహిళల సామాజిక, ఆర్థిక , రాజకీయ విజయాలను గుర్తించడం గురించి. అలాగే మహిళల హక్కులు, సమానత్వం గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం.. కనుక ఈ రోజు ప్రపంచంలోని మహిళలకు అత్యంత ముఖ్యమైనది. అందువల్ల మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వంతో సహా వివిధ సంస్థలు అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

## రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి :

### మాజీ ఎంపీటీసీ శామీర్ పేట తహాసిల్దార్ కు ఫిర్యాదు

శామీర్ పేట, మార్చి 07 ( ప్రజా కలం ప్రతినిధి ) :

రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ తహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. శామీర్ పేట మండలం అలియాబాద్ నుంచి మజీద్ పూర్ గ్రామానికి వెళ్లే నక్ష రోడ్ కబ్జాకు గురైందని అలియాబాద్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ శామీర్ పేట తహాసిల్దార్ యాదగిరి రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 569 నుంచి 582 వరకు గల ప్రభుత్వ రోడ్డులో హెచ్ బి ఎల్ లో పనిచేసే ఎంతో మంది కార్మికులతో పాటు వందల మంది ఇతర ప్రయాణికులు ఈ రోడ్డుపై నడుస్తారని తెలిపారు. వందల మంది నడిచే రోడ్డుని కబ్జా చేసి గేట్ పెట్టారన్నారు. ఈ దారిలో ప్రయాణించే వారి కష్టాలు తీర్చమని శామీర్ పేట మండల తహాసిల్దార్ దృష్టికి ఎంపీటీసీ తీసుకువెళ్లాడు. దీంతో సానుకూలంగా స్పందించిన తహాసిల్దార్ సర్వే చేయించి ఇట్టి నక్ష రోడ్డుని ప్రజలకి అందుబాటులోకి తీసుకువస్తానని తహాసిల్దార్ తెలిపినట్లు ఎంపీటీసీ చెప్పారు.



## మహిళలను ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లోనూ రాణిస్తారు

**- వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించడం ప్రతి పురుషుడి బాధ్యత**

**- టీఎన్జీవో ఎల్లారెడ్డి అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్**

**- టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...**

ఎల్లారెడ్డి మార్చ్ 07 ప్రజా కలం ప్రతినిధి : మహిళలను ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తారని ఎల్లారెడ్డి తాలూకా టీఎన్జీవో అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్స రం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారని, కానీ శనివారం సెలవు దినం కావడంతో ముందే మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదని, లింగ సమానత్వాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని వారికి సరైన గౌరవం ఇవ్వాలన్నారు. మానవ జాతి మనుగడకు ప్రాణం పోసేది కేవలం మహిళ మాత్రమే అన్న అన్నారు. ప్రస్తుతం మహిళలు ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లోనూ విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడి రత్న, ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప, ఇతర మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందించారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి కార్యదర్శి వి.శరణ్, కోశాధికారి యు.రవీందర్, వైస్ ప్రెసిడెంట్ లు రాజా గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లు శ్రీకాంత్, ఫస్ట్ ప్రెసిడెంట్ ఉమెన్ వసంత లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ లు సంతోష్ రెడ్డి, అభినవ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, పబ్లిక్ సెక్రెటరీ శంకరయ్య, ఈసీ మెంబర్ లు ప్రశాంత్ కుమార్, శారద, శరత్ చంద్ర ప్రసాద్, రవీందర్, ముఖిద్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.





# కూకట్ పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రికై వినతి

కూకట్ పల్లి, మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి. సానుకూలంగా



స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను, ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి సంజీవరావు, గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుంది

## బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 07.

ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఘనవిజయం సాధించిన సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో విజయోత్సవ సంబరాలు ఎల్కల్ బూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో విజేత సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయప్రోలు మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాష్టంలో అధికారం రావడానికి శుభపరిమాణం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీజేపీ విజయం సాధిస్తుంది అని. కాంగ్రెస్ ప్రభుత్వంను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వంకు బిజెపి పార్టీ అని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎల్కల్ భూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి, వెంకటేష్, బర్కం శ్రీనివాస్, జాల లింగం, పేర్క ప్రసాద్, జాల అనిల్, వడ్లకొండ ప్రవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు - రావుల శేషగిరి

కూకట్ పల్లి, మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని అభినందన్ గ్రాండ్ బాంక్వెట్ హాల్లో సాయి అలేఖ్య సంస్కృతిక సంఘ సేవ సంస్థ రెమిడీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రానిస్తున్నారని అన్నారు.

# శ్రీ శక్తి మహాశక్తి. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

## కంటోన్మెంట్ బోర్డ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

కంటోన్మెంట్ మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:


శ్రీ శక్తి మహాశక్తి అని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.కంటోన్మెంట్ బోర్డ్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్,సీఈవో మధుకర్ నాయక్,జాయింట్ సీఈవో పల్లవి విజయతో కలిసి భానుక నర్మదామల్లికార్జున్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మహిళలతో కేక్ కట్ చేసి చేశారు. సందర్భంగా ఈటెల రాజేంద్ర మాట్లాడుతూ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలిగా మహిళను పార్టీ నియమించిందని తెలిపారు. మహిళా శక్తి ఎంతో అవసరం అని, మహిళా శక్తి లేనిది ఏం జరగదని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతొందని తెలిపారు. బోర్డు సీఈవో మధుకర్ నాయక్ మాట్లాడుతూ మాజీ ఉపాధ్యక్షులు నర్మదా మల్లికార్జున నామినేటర్ సభ్యుడిగా నియమిస్తున్న తరుణంలో కంటోన్మెంట్ బోర్డ్ తరపున ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. బానుక నర్మదా మల్లికార్జున మాట్లాడుతూ నామినేటెడ్ మెంబర్ గా అవకాశం కల్పించిన బిజెపి పార్టీకి నేను ధన్యవాదాలుతెలియజేస్తున్నాను. ఇన్ని రోజుల తర్వాత మళ్లీ కంటోన్మెంట్లో నేను అడుగు పెట్టడానికి ఎంత సంతోషంగా ఉంది అని నర్మదా మల్లికార్జున్ అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు, మహిళా ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వనితా..నీకు వందనం...

- -ఆకాశంలో సంగం.. అవకాశాల్లో ఘనం..
- -అన్ని రంగాల్లో రాణిస్తున్న నారీమణులు
- -రాజకీయ,ఉద్యోగ, వ్యాపారాల్లో తమదైన ముద్ర
- -నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఆమె..శక్తి స్వరూపిణి,సృష్టికి మూలం.ఆమె త్యాగం అజరామరం.ఇంటా,బయట వివక్ష,వేధింపులే బహుమానంగా ఇస్తున్నా అంతులేని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం.అదే ఆమె ఆత్మ స్థైర్యానికి చిహ్నం.అందుకే 'ఆడదే ఆధారం.మన కథ ఆడనే ఆరంభం..ఆడదే సంతోషం,మనిషికి ఆడదే సంతాపం..అంటూ సృష్టిలో మహిళ పాత్రను ఓ కవి వర్ణించిన తీరిది.తల్లిగా.. భార్యగా..అక్కగా..చెల్లిగా.. బిడ్డగా..స్నేహితురాలిగా..ఇలా పలు విధాలుగా మగువ తన జీవితంలో నడుస్తూ సమస్త మానవాళిని నడిపిస్తున్న తీరు వర్ణనాతీతం.వనిత నీకు వందనం.నేడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా "ప్రజాకలం" అందిస్తున్న ప్రత్యేక కథనం.

వలిగొండ మార్చి 07 (ప్రజా కలం ప్రతినిధి)

మహిళ లేకపోతే జననం లేదు.మహిళ లేకపోతే గమనం లేదు..మహిళ లేకపోతే సృష్టిలో జీవం లేదు.. మహిళ లేకపోతే అసలు సృష్టే లేదంటూ మహిళలకు ఎంతో ప్రాధ్యాన్యత నిచ్చారు. జన్మనిచ్చిన తల్లిగా.. జీవితాన్ని పంచుకున్న రక్షలో భార్యగా..రక్తాని పంచుకునే తోబుట్టువుగా..మలిదశలో నేనున్నానని తల్లిదండ్రులకు అండగా నిలిచే కుమార్తెగా.. జన్మనివ్వక పోయిన తల్లిగా చేరదీసే వదినగా...ఇలా మహిళ తాను జన్మించిన దగ్గర నుంచి శ్వాస విడిచే వరకు ప్రతి దశలోను తోడు నీడలా అండగా నిలుస్తుంది.ఆనుక్షణం తాను ఎదుగుతూ ఒదిగిపోతూ అప్యాయత అనురాగాలను పంచుతూ తనకంటూ ఓ కుటుంబాన్ని ఏర్పరచుకుని సంసార సాగరంలో సంపూర్ణ మహిళగా తన జన్మకు సార్ధకతను చాటుకుంటుంది. దేవుడు చేసిన ప్రపంచంలో మహిళ ఓ అద్భుత సృష్టి. అందుకే సనాతన ధర్మంలో సంపూర్ణ మహిళ గురించి కవులు కార్యేషదాసి,కరణేషు మంత్రి..భోజ్యేషు మాత.. అంటూ గొప్పగా కీర్తించారు. కవులు రచయితలు ఎన్నో పాటలు పాడి రచనలు చేశారు.మహిళల గొప్పతనాన్ని ఔదరాన్ని వివరిస్తూ చెప్పారు. మహిళ లేకుంటే ఈ మానవాళికి మనుగడే లేదని చెప్పాలి.దేశం,రాజ్యం,జాతీ, భాష,సాంస్కృతిక బేదాభావాలకు తావు లేకుండా మహి ళలందరు జరుపుకునే ఉత్సవమే అంతర్జాతీయ మహిళ దినోత్సవం...

1) ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి:
డాక్టర్ జ్యోతి వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మహిళగా జన్మించడం గొప్ప ఆదృష్టంగా భావిస్తున్నా.. మహిళలందరికి ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు.నేడు మహిళల జీవన విధానంలో ఎంతో మార్పు వచ్చింది.నేడు అన్ని రంగాలలో పురుషులతో సరిసమానంగా రాణిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్ననాటి నుంచే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలి. ఇంకా కొన్ని రుగత్మలు రూపుమాపేందుకు చదువుపై శ్రద్ధ చూపాలి.ఆత్మ విశ్వాసంతోనే ఎదుర్కొనే శక్తి వస్తుంది..

2 ) మహిళలు శక్తి స్వరూపిణీలు,
"కదిరేణి సుహాసిని" గృహిణి రెడ్లరేపాక

మహిళలుగా జన్మించడమే గొప్ప అదృష్టం..భూ ప్రపంచంలొ మహిళ కి ఉన్నశక్తి ఎవ్వరికి లేదు.అందుకే మహిళలు శక్తి స్వరూపిణిలుగా పిలువబడుతున్నారు.ఓర్పు, సహనం,విధేయత,వినయం, జాలి,ప్రేమ,కరుణ మహిళలకు ఎక్కువగా ఉంటాయి. సమజంలో అన్ని రంగాలలో రాణించే శక్తి కేవలం మహిళలకి ఉంది.ఎన్ని ఒత్తిడిలు ఉన్నా నేర్పుతో సమస్యలను పరిష్కరించే శక్తి మహిళలకే ఉంది.

3) చట్టాలు పకడ్బందిగా అమలు చేయాలి :
"మాద లావణ్య" మాజీ సర్పంచి రెడ్లరేపాక

రోజు రోజుకు మహిళలపై శారీరక,మానసిక దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. పురుషాధిక్య ప్రపంచంలో మహిళలు చిన్నచూపు చూస్తుండడంతో నిరాధారణకు గురవుతున్నారు.మహిళ రక్షణకై చట్టాలను,ప్రజలకు అవగాహన కల్పిస్తూ అమలు చేయాలి.మహిళ సాధికారతే ద్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి...



డాక్టర్ జ్యోతి వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



కదిరేణి సుహాసిని : గృహిణి రెడ్లరేపాక



మాద లావణ్య : మాజీ సర్పంచ్ రెడ్లరేపాక

# ఘనంగా ప్రధానమంత్రి జన్ ఔషదీ దివాస్ వేడుకలు

## -మార్కెట్ ధరల కంటే 90 శాతం రాయితిలో మందులు

కంటోన్మెంట్ మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:

ప్రజాధనం వృధా కాకుండా, మందులకు ఖర్చు పెట్టుకోకుండా ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాలకు నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ తిరుమలగిరిలో ఎర్పాటు చేసిన ప్రధానమంత్రి జన్ ఔషదీ దివాస్ వేడుక ముగ్గుంపు కార్యకమంలో ఆయన పాల్గొన్నారు. జన్ ఔషధి లాభాలు వివరించారు. ఈ స్కీమును దేశమంతటా విస్తరించి కోట్లాది మందికి మోడీ అండగా నిలిచాడని పేర్కొన్నారు. మార్కెట్ ధరల కాంటే 90 శాతం తక్కువకే నాణ్యమైన మందులు అందుబాటలో ఉన్నాయని వివరణ ఇచ్చారు.నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తీసుకొచ్చి లక్షలాది మందికి వైద్య సేవలు పొందుతున్నారని స్పష్టం చేశారు. హైదరాబాదులో ఐడిపిఎల్ కంపెనీ తిరిగి ప్రారంభించి ఇక్కడే మందులు తయారయ్యి విధంగా ప్రయత్నం చేస్తామని ఈటల తెలిపారు. హైదరాబాద్ డిఎంహెచ్వో వెంకట్ మాట్లాడుతూ జనరిక్ మందులు వాడండి డబ్బులు ఆదా చేసుకోండి అనే నినాదంతో ముందుకు వెళ్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు, డాక్టర్లకు జన ఔషధి గురించి, విస్తారంగా పబ్లిసిటీ చేస్తామన్నారు. డాక్టర్స్ మందులు రాసేటప్పుడు జనరిక్ పేరు మీద మందులు రాయాలని సూచించారు. పీఎం జన్ ఔషధ కేంద్రాల నిర్వహకులు గోపు రమణారెడ్డి మాట్లాడుతూ 30 కేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది లబ్దిదారులకు,కోట్లాది రూపాయల డబ్బు ఆదా చేశామన్నారు. నర్మదా మల్లికార్జున మాట్లాడుతూ మహిళలు ఒక్క రూపాయికి ఇక్కడ ప్యాడ్ దొరకటం చాలా సంతోషకరం, మహిళలు అందరు సానిటరీ ఫ్యాట్స్ జెన్ ఔసిధి



కేంద్రంలో కొనుక్కొని డబ్బులు ఆదా చేసుకోవాలని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెఓ వెంకట, నర్మదా మల్లికార్జున్, బిజెపి సీనియర్ నాయకులు , కెప్టెన్ అవ దేశ్ మిశ్రా,డి కేసింగ్, పార్టీ కార్యకర్తలు,అభిమానులు, మహిళలు నర్సులు, జన ఔషధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బానుక నర్మదామల్లికార్జున్ కు కలిసొచ్చిన మహిళా దినోత్సవం

## కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ పదవి

కంటోన్మెంట్ మార్చి 07, ప్రజా కలం ప్రతినిధి:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా నర్మదామల్లికార్జున్ ఎంపికయ్యారు. కేంద్ర పభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సేవలు అందించే అవకాశం రావడం సంతోషంగా ఉందని ఆమె వెల్లడించారు. తనకు ఈ పోస్ట్ రావడంతో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భానుక నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భములో తనకు కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలుగా గొప్ప అవకాశం కల్పించిన ఈటెల రాజేందర్, కేంద్రమంత్రిలు జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్, బిజెపి అధిష్టాన పెద్దలకు,బిజెపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం ప్రత్యేకం..





- ఎన్నో పోషకాల గని హరీస్
- గుముగుమలతో నోరూరిస్తున్న వంటకం
- ఒకప్పుడు హైదరాబాదులోనే లభించేది
- ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో హరీస్ లభ్యం
- రంజాన్ మాసంలో జోరుగా కొనసాగుతున్న అమ్మకాలు

**రంజాన్ స్పెషల్ వంటకం హరీస్.. ఉపవాస దీక్షకులకు బలమైన ఆహారం హరీస్.. రంజాన్ నెల మొత్తం హరీస్ గుమగుమలాడు తుంది.. కోరుట్ల నియోజకవర్గ కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో హరీస్ నోరూరిస్తున్నది. ఇది పోషకాల గనిగా హరీస్ వంటకం నిలుస్తోంది. కాగా రంజాన్ నెల ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సూర్యోదయానికి ముందు మితాహారం భుజించి తిరిగి సూర్యాస్తమయం అయ్యే వరకు పచ్చి నీళ్లు ముట్టుకోకుండా తమ తమ వృత్తుల్లో కొనసాగుతూ ఉపవాస దీక్షలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఉపవాస దీక్ష విరమణానంతరం ముస్లిం సోదరులు అత్యంత ఇష్టపడి ఆరగించే వంటకం హరీస్. హరీస్ పోషకాల గని అని చెప్పవచ్చు.**

## పోషకాల గని హరీస్...



ఈ వంటకం తయారీకి ఉపయోగించే దినుసులు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి. అంతేకాకుండా ఉపవాస దీక్షలో ఉండి నీరసించి పోతున్న శరీరానికి సత్వర శక్తినిచ్చే బలమైన ఆహారం. గోధుమలు, మినపప్పు, పెసరపప్పు శనగపప్పులను గ్రైండ్ చేసి రవ్వగా మార్చి ఈ వంటకం తయారీలో వినియోగిస్తారు. వీటితో పాటు ప్రకృతి సిద్ధంగా లభించే దినుసులు లవంగాలు, యాలకులు దాల్చిన చెక్క, షాజీరా, బిర్యానీ ఆకు, అల్లం, వెల్లుల్లి, ధనియాల పొడి, ఉల్లిపాయలు, కొత్తిమీర పుదీనాలతో పాటు కారం, ఉప్పు, పసుపు, నెయ్యి, నూనెల మిశ్రమాలను ఫ్రెష్ చికెన్ కు గాని మటన్ కు గాని చేర్చి బాగా ఉడికించి ఈ ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ప్రత్యేకంగా తయారు చేసిన బట్టి అంటే బొగ్గుల పొయ్యిపై గంటలకొద్దీ ఉడికించి గుమగుమలు వెదజల్లే వరకు ఉంచి తయారు చేస్తారు. రంజాన్ నెల ప్రారంభం కంటే ముందే ఈ వంటకం తయారీకి ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటారు. రంజాన్ నెల మొదటి రోజు నుండి ఈ ఘుమఘుమల ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ఒకప్పుడు హైదరాబాదు వంటి నగరాలకు పరిమితమైన ఈ వంటకం తయారీ ప్రస్తుతం జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విరివిగా అందుబాటులోకి వచ్చింది.

### హరిస్ అంటే ఏంటి...?

మటన్, చికెన్ తో హరీస్ తయారు చేస్తారు. చూసేందుకు పేస్ట్ లాగా మెత్తగా ఉంటుంది. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నింటి లోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. గోధుమ లు, నెయ్యి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, పసుపు, శనగపప్పు, మినపప్పు, వేస్తారు. ఇవే కాదు మసాలా కోసం ధనియాలు, జీలకర్ర, వామ్ము, దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, నల్ల మిరి యాలు, కుంకుమ పువ్వు, బెల్లంతో పాటు డ్రై ఫ్రూట్స్ పిస్తా, జీడిపప్పు, అంజీరా, బాదం పప్పు వేస్తారు. గ్రేవీగా ఉండే వేడి వేడి హరిస్ చూస్తే ఎవరికైనా నోరూరిపోతుంది. దాని మీద కొత్తిమీర, ఫ్రైడ్ ఉల్లిపాయలు, నిమ్మకాయ ముక్క వేసి గార్నిష్ చేసి ఇస్తారు.

### ఎలా తయారు చేస్తారు?

హరీస్ చేసేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గోధుమలు, పప్పులు రాత్రంతా నానబెట్టి బాగా ఉడికించుకుని పెట్టుకోవాలి. మటన్ కూడా ఖైమా లాగా చేసుకుని ఉడికించుకోవాలి. అన్ని రకాల మసాలాలు వేసిన తర్వాత గ్రేవీ మాదిరిగా రావడం కోసం బాగా ఉడికిస్తారు. ఎంత ఎక్కువగా ఉడికిస్తే రుచి అంత అద్భుతంగా ఉంటుంది. సన్నని మంట మీద ఉడికించడం వల్ల హలీమ్ వండటానికి కనీసం 6-7 గంటల సమయం పడుతుంది.

### అధిక శక్తిని ఇచ్చే హరీస్

కేలరీలు అధికంగా ఉండే హరీస్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది తక్షణమే శరీరానికి శక్తినిస్తుంది. ఇందులోని పీచు పదార్థం కారణంగా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇందులో డ్రై ఫ్రూట్స్ చేర్చడం వల్ల శరీరానికి చాలా మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మటన్, డ్రై ఫ్రూట్స్ ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం. అంతే కాకుండా గోధుమలు ఉపయోగించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. దీని తయారీకి ఉపయోగించే మసాలా దినుసుల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహంతో బాధపడే వారికి చక్కని ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### హరీస్ ఎంతో ప్రత్యేకం

**- సలీం,హలీం కేంద్ర నిర్వాహకుడు, మెట్ పల్లి,**

రంజాన్ పండుగకు హరీస్ ఎంతో ప్రత్యేకం. 30 రోజుల పాటు కఠిన ఉపవాసం ఉండే వారికి హరీస్ ఒక బలవర్ధకమైన ఆహారం. మటన్, చికెన్ లతో చేస్తారు కాబట్టి తినడానికి ఎంతో రుచికరంగా ఉంటుంది. ఒకప్పుడు హైదరాబాదులో మాత్రమే దొరికేది. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో లభిస్తుంది. మెట్ పల్లి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా హలీం విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు.

### గిరాకీ బాగుంది

**- ఫసి, హరీస్ దుకాణం నిర్వాహకులు, మెట్ పల్లి**

కొన్నేళ్ల నుంచి మెట్ పల్లి పట్టణంలో హరీస్ తయారుచేస్తూ విక్రయిస్తున్నాము. సుమారు గత పాతిక సంవత్సరాలుగా వినియోగదారులు మమ్మల్ని ఆదరిస్తున్నారు. ఎంతో రుచికరంగా ఉండే హరీస్ ను తినడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. కేవలం ముస్లిం మైనార్టీలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హరీస్ ను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా హరీస్ ను తయారు చేస్తున్నాము.



మహ్మద్ అజీమ్
ప్రజాకలం రిపోర్టర్, మెట్‌పల్లి






## ప్రధాన కూడళ్ళలో తాత్కాలిక హెటళ్ళు

కోరుట్ల నియోజకవర్గంలోని ఆయా పట్టణాలు, మండల కేంద్రాల్లోని పలు కూడళ్లలో ఈ ప్రత్యేక వంటకం తయారు చేసి వినియోగదారులకు అందిస్తున్నారు. ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేక పొయ్యి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి వినియోగదారులు ఆకట్టుకునే విధంగా ఈ గుమగుమలు వంటకాన్ని తయారు చేసి విక్రయిస్తున్నారు. చికెన్, మటన్ తో రెండు రకాల ఈ ప్రత్యేక వంటకాన్ని హరీస్ ప్రియులు లొట్టలు వేసుకుంటూ మరి ఆరగిస్తున్నారు. బలవర్ధకమైన ఆహారం కావడంతో కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడి కొనుగోలు చేసుకొని తింటుండడం విశేషం.

### హరీస్ తయారీకి స్పెషల్ మాస్టర్లు

రంజాన్ వచ్చిందంటే హరీస్ కోసం ఎదురు చూసే వారు ఎందరో ఉన్నారు. దీని తయారీకి ప్రత్యేకంగా అనుభవం కలిగిన ఇద్దరు మాస్టర్లను ప్రత్యేకంగా నియమించి తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక ప్లేటు హరీస్ తింటే కడుపు నిండి పోతుందని, శరీరానికి సత్వర శక్తి వస్తుందని తెలిపారు.







Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, మార్చి 8, 2025



## రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేయాలి

### - రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ వంశీకృష్ణ

పెద్దపల్లి,జూన్07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు.ప్రజలకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా సమయపాలనకు కట్టుబడి ఉండాలని,నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ,పనులను వేగవంతం చేయాలని చరవాణి ద్వారా రైల్వే అధికారులకు సందేశాలు పంపారు.ఎంపీ స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ఉన్నారు.



# సఖీ కేంద్రం ప్రారంభానికి ఏర్పాట్లు

## పాత ఆసుపత్రి కూల్చివేతకు కార్యాచరణ - పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి,మార్చి 07:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని,సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను,బండారికుంట లోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని,జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి,మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.పెద్దపల్లిలోని బండారి కుంటలో ఉన్న మానసిక దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయ కార్యక్రమాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్షలు జరుగుతున్న తీరు,పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లి




లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి,మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం, రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి అవమానం

### - నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాలు



పెద్దపల్లి,మార్చి 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం నగునూరి గ్రామంలో శుక్రవారం కొందరు దుండగులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి దారుణంగా అవమానించారు.ఈ ఘటన పై మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకురి కైలాసం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకురి కైలాసం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయడమంటే దేశాన్ని,యావత్ సమాజాన్ని అవమానించినట్లేనని,ఈ ఘటనపై పోలీసులు నిందితులను, వారి వెనుక ఉన్నవారిని గుర్తించి దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మహనీయుల సంఘం ముఖ్య సలహాదారుడు చాట్ల అమర్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమోగిలి,సీనియర్ నాయకులు కండె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు భద్రత ఏర్పాట్లు

### - భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



ఎండపల్లి, ధర్మపురి మార్చి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి లో గల ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. ఈనెల 10 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు జరుగునున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో కోనేరు, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ఆలయ పరిసర ప్రాంతా ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు పులిచెర్ల ఉదయ్ కుమార్, ఆర్ ఉమాసాగర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భూవివాదంలో దాడి ఆరోపణలు అవాస్తవం

## - ఆరోపణలను ఖండించిన బాధితుడు విక్రమ్

పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణంలోని కమాన్ వాడకు చెందిన అశోక్ తనపై చేసిన దాడి ఆరోపణలను అదే ప్రాంతానికి చెందిన విక్రమ్ తీవ్రంగా ఖండించారు.ఇది పూర్తి అసత్య ప్రచారమని పేర్కొన్నారు.పెద్దపల్లిలో శుక్రవారం విలేకరులతో విక్రమ్ మాట్లాడుతూ తమకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆరు గుంటల భూమి వంశపారంపర్యంగా సంక్రమించిందని తెలిపారు.ఈ భూమికి సంబంధించి తమకు రావాల్సిన డబ్బు విషయంలోనే వివాదం తలెత్తిందని,ఈ విషయంలో తమ కులంలో పలుమార్లు పంచాయితీలు కూడా జరిగాయని పేర్కొన్నారు.పంచాయితీలో డబ్బులు ఇస్తానని పెద్దల సమక్షంలో అశోక్ ఒప్పుకున్నాడని,18 కుటుంబాలు వాటాదారులుగా ఉన్నప్పటికీ కేవలం ముగ్గురికి మాత్రమే బ్యాంకు చెక్కులు ఇచ్చారని విక్రమ్ ఆరోపించారు.ఆగస్టులో ఇచ్చిన చెక్కులపై నవంబర్ 24న వేసి,ఫిబ్రవరి 24న గడువు ముగిసినా డబ్బులు మాత్రం రాలేదని చెప్పారు.గత ఆదివారం అందరి తరపున డబ్బులు అడగగా అశోక్,అతని సోదరుడు రామ్ చందర్ తనతో గొడవకు దిగారని విక్రమ్ తెలిపారు. తాను వారి నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండగా ఇద్దరూ కలిసి తనను కొట్టే ప్రయత్నం చేశారని,స్థానికులు



వచ్చి వారిని విడిపించారని చెప్పారు.తాను అశోక్ పై దాడి చేయలేదని,అతనే తమకు డబ్బులు ఇవ్వకుండా అక్రమ కేసులు పెడుతున్నాడని ఆరోపించారు.భూమి డబ్బుల నుండి తప్పించుకోవడానికి అశోక్ తనను,తన కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరిస్తున్నాడని విక్రమ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూవివాదంపై జిల్లా కలెక్టర్, తహసీల్దార్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని,అలాగే పోలీసులు అశోక్ చేసిన అసత్య ప్రచారంపై కేసు నమోదు చేసి అతనిపై,రామ్ చందర్‌పై,వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విక్రమ్ కోరారు.ఈ సమావేశంలో మల్లేష్,రవి,శంకర్,నాగేందర్, కమల,సునీత,అనసూర్య,స్వప్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు...



ఇబ్రహీంపట్నం మార్చి 7( ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని గోదుర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, నాన్ టీచింగ్ మహిళలను మరియు మధ్యాహ్న భోజన కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఏంబర్ మన్నేరు ఉపాధ్యాయులు రఘు ఫిజికల్ డైరెక్టర్ రవి, లింగన్న ,శంకర్, రామ్, జయకర్, శివ ,కళ్యాణ్, మహిళా ఉపాధ్యాయులు కవిత, సరిత,సునీత, విజయ, యమున తదితరులు పాల్గొన్నారు.

# ‘అమ్మ’ నిలయం... ‘అవ్ని’

### మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం - లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు - ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని

### - సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం - మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని












మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం) (రిపోర్టర్: మహ్మద్ అజీమ్) : : ఈ ఆధునిక యుగంలో పిల్లలు కనడం అనేది కత్తి మీద సాము లాంటిది. కాలానికి అనుగుణంగా మారిన పరిస్థితుల వల్లనో, ఆహారపు అలవాట్ల వల్లనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో ఈ రోజుల్లో సంతానం పొందడం అనేది మన అదృష్టం పైనే ఆధారపడి ఉంది. అయితే వీటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎన్నో రోజులుగా సంతానం లేని దంపతులకు తమ ప్రత్యేక వైద్యం ద్వారా సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘులు. సుమారుగత ఆర్థిక సంవత్సరాలుగా వైద్యరంగంలో అందులోనూ మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తూ అరుదైన గుర్తింపును అందం చేసుకున్నారు.

**2000 సంవత్సరంలో వైద్య వృత్తి పూర్తి చేసి...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రఘులది ప్రేమ వివాహం. చిట్నేని హేమ రెడ్డి 2000 సంవత్సరంలో గైనకాలాజీ విభాగంలో ఎండీ స్థాయి వైద్య విద్యను పూర్తి చేశారు. 2001లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘు తొలిసారిగా వైద్యరంగంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో మెట్ పల్లి పట్టణ కేంద్రంలో నిత్య సాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు. అక్కడి నుండి నేటి వరకు స్త్రీల వైద్య విభాగంలో విశేష సేవలను అందించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిత్యసాయి ఆసుపత్రి ఏర్పాటు తర్వాత అక్కడి నుండి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ కు షిఫ్ట్ అయ్యారు. 2019లో హైదరాబాదులోని కొంపల్లిలో ‘అవ్ని’ ఉమెన్స్ హాస్పిటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుండి ఇప్పటి వరకు సంతానలేమీ కారణంగా బాధపడుతున్న ఎంతోమంది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కొంపల్లిలోనే కాకుండా 2022లో కూకట్ పల్లిలో, సుచిత్ర సర్కిల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో మరో మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ వద్దకు సంతానం కోసం వచ్చే ప్రతి జంటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ 99 శాతం సక్సెస్ రేటుతో వైద్య సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మహిళా ఆసుపత్రుల్లో ఒకటిగా పేరు సాధించింది.

**సామాజిక సేవల్లోనూ ముందంజ...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవల సైతం తమదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 2004 నుంచి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేద ప్రజలకు అన్ని రకాల సేవలను అందించారు. కష్టంలో ఉన్న ఎవరినైనా సరే వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించి తమ దయా గుణాన్ని చాటుకుంటున్నారు. వేలమందికి ఉచిత వైద్య సేవలనందించి వారి దృష్టిలో దైవంగా పేరు సంపాదించారు. సుమారు 1000 మందికి పైగానిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు సైతం చేసి మందులను పంపిణీ చేయడం విశేషం.

**ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రఘు చిట్నేని...**

వైద్య రంగంలో డాక్టర్ హేమ రఘు చిట్నేని అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు 2024ను సైతం అందించారు. గత సంవత్సరం దేశ రధాని ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డును ప్రముఖ సినీనటి శిల్పా శెట్టి చేతుల మీదుగా డాక్టర్ హేమ రఘు చిట్నేని ఈ అవార్డును అందుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోనున్నారు.

**మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని..**

పెళ్లయిన ప్రతి జంట కల సంతానాన్ని పొందడం. అందులోనూ మహిళకు మాతృత్వం పొందడం అనేది చాలా గొప్ప వరం. ప్రస్తుతం ఈ ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్ల కారణంగా లేదా కుటుంబపరమైన జన్యు సంబంధిత కారణంగా కొంతమంది జంటలకు పిల్లలు కనడం గగనంగా మారింది. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ సంతానం పొందలేకపోతున్నారు. అయితే అలాంటివారికి మా ఆస్పత్రిలో ప్రత్యేకమైన విధానం ద్వారా చికిత్సను అందిస్తూ వారికి సంతాన సాఫల్యాన్ని కలిగిస్తున్నాము. ఇప్పటికీ ఎన్నో వేల మందికి మా ఆస్పత్రిలో సంతాన సాఫల్యాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులోనూ ఈ వైద్య సేవలను ఇదేవిధంగా కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తాము.



# రామగుండం పోలీస్ కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి,మార్చి 07: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రామగుండం పోలీస్ కమిషనర్‌గా అంబర్ కిశోర్ ఝాను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రామగుండం పోలీస్ కమిషనర్గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసును సీఐడికి బదిలీ చేయగా,ఆయన స్థానంలో వరంగల్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న అంబర్ కిషోర్ జాను ఇక్కడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

**పెద్దపల్లి డీసీపీగా కర్ణాకర్**



అదేవిధంగా పెద్దపల్లి డీసీపీగా పనిచేస్తున్న చేతనను తెలంగాణ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేయగా ఆమె స్థానంలో వెయిటింగ్‌లో ఉన్న నాన్ క్యాడర్ ఎస్పీ పీ. కరుణాకర్‌ను బదిలీ చేశారు.కాగా,రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.

# జిల్లా కోర్టులలో నేడు జాతీయ లోక్ అదాలత్

పెద్దపల్లి,మార్చి 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 8న పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి టి. శ్రీనివాసరావు,జిల్లా న్యాయ సేవాధికార



సంస్థ కార్యదర్శి కె.స్వప్న రాణి తెలిపారు.ఈ లోక్ అదాలత్‌లో మోటారు వాహన చట్టం వివాహం,కుటుంబ వివాదాలు,భూమి వివాదాలు, రాజీపడదగిన పోలీసు కేసులు,చెక్ బౌన్స్ కేసులు, మున్సిపల్ మరియు బ్యాంక్ సంబంధిత ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని పేర్కొన్నారు.కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులపై పైకోర్టులలో అప్పీల్ ఉండదని అధికారులు తెలిపారు.ఈ విధానం సమయం,డబ్బు ఆదా చేస్తుందని వారు తెలిపారు.ఉచిత న్యాయ సలహాల కోసం,కక్షిదారులు సంబంధిత న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఆరు నెలలుగా పెండింగ్ లో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలి



అనంతగిరి మండలం మార్చి 7 (ప్రజాకలం) పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని కార్మికులు ధర్నా నిర్వహించిన సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట చోటుచేసుకుంది ప్రభుత్వం జిపి కార్మికులకు మొండి చేయి చూపిస్తుందని 6 నెలలుగా వేతనాలు రాక విద్యా వైద్యం నిత్యవసర ఖర్చుల భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం 51 జీవోను రద్దుచేసి 61 జీవో నెంబర్ పరచాలని డిమాండ్ చేశారుగ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలిపారు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్ ఛానల్ పద్ధతిలో వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాటను అమలు చేయాలన్నారు లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు అనంతరం స్థానిక ఎంపీడీవో సుష్మ కు వినతి పత్రం అందజేశారు

# 4 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలి...!

**ఎంపీడీవో ఆఫీస్ ముందు పంచాయతీ కార్మికుల నిరసన వ్యక్తం...!**

**సూపర్డెంట్ అజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేత..!**

**డిమాండ్ పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం...!**

**నవాబ్ పేట్ పంచాయతీ కార్మికుల ఉపాధ్యక్షులు అంజయ్య డిమాండ్...!**

వికారాబాద్ జిల్లా మార్చి 07(ప్రజాకలం ప్రతినిధి):

నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు చెల్లించాలని నవాబుపేట పంచాయతీ కార్మికుల ఉపాధ్యక్షులు అంజయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసీ సూపర్డెంట్ అజయ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. మండల ఉపాధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ. పెండింగ్ ఉన్న నాలుగు నెలల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు.పరిశుభ్రత సబ్బులు, నూనె, బట్టలు ఇవ్వాలని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యాన్ని పంచాయతీ కార్మికులకు కల్పించాలని కోరారు. మా డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చనిచో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య ఏసుదాస్,శ్రీనివాస్,రాములు,శివకుమార్,మానేయ్య, అంజయ్య,మల్లయ్య,ఏసురత్నం,యశోద, తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సేవలో పద్మశ్రీ మాసుద బేగం : తలారి వెంకటయ్య

దేశానికి వన్నెతెచ్చిన సంప్రదాయ ఇస్లాం స్త్రీ . నిజాం రాష్ట్రంలో ఆనాడు ఇస్లాం స్త్రీలు సంప్రదాయ బద్ధంగా జీవించవలసిందే స్త్రీలుకు అయితే కఠినమైన ఆంక్షలు విధించేవారు మత పెద్దలు. సంప్రదాయాను గౌరవించి విద్యను ఒక ఆయుధంగా చేసుకుని పేదప్రజలకు సేవచేయుడానికి ముందు వచ్చిన తొలితరం సంప్రదాయ స్త్రీ మాసుద బేగం మాసుద బేగం సంప్రదాయక ముస్లీం కుటుంబంలో1901 సంలో జన్మించారు ఆవె హైదరాబాదులోనే పుట్టి పెరిగింది.తల్లి తయ్యాబేగం బిల్ గ్రాయి ఆమె సంఘ సేవకురాలు .నిజాం రాష్ట్రంలో మొట్టమొదటి ముస్లీం మహిళ గ్రాడ్యూట్ 1908 సంలో హైదరాబాదు లో మూసీ నదికి వరదలు సంభవించి నప్పుడు ఆమె స్వయంగా సేవ కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించారు. ఆమె స్వయంగా సేవ శిబిరాలకు పేద ప్రజలను చేర్చి ఆహార పదార్థాలను అందించి వరద బాధితును ఆదుకున్నారు.

మాసుద బేగం బాల్యంలో తన తల్లిచేసి సేవకార్యక్రమాల పట్ల ఆకర్షితులైయారు. పుట్టికతోనే పువ్వుపరిమళించినట్టు మసూద బేగం సామాజిక కార్యక్రమాలలోనూ చదువులో నూ బాగా రాణించింది. ఇస్లాం సంప్రదాయాలను గౌరవిస్తూనే పద్మశ్రీ మాసుద బేగం సంఘుసంస్కరణకు పూనుకున్నారు. మసూద బేగం మహాబూబియా కళాశాలలో ఉర్దూ భాషలో కనపర్చిన నైపుణ్యానికి బంగారు పతకం పొందారు.లండన్ డ్రాయింగ్ సొసైటీలో సర్టిఫికేట్ పొందారు.ట్రీనిటీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ ఫియానో అభ్యసించారు.ఫ్రెంచ్ ,హిందీ, తెలుగు ,పర్షియన్, రాయంలోనూ దిట్ట ఈ భాషలను ఆనరగళంగా మాట్లడేవారు . చదువుకునే రోజులలోనే తల్లితో పాటు గళీలు తిరిగి ముస్లీం వనితలను చైతన్య పరిచి చదువు పట్ల ఆకర్షితులను చేసేవారు. నిజాం కాలంలో ముస్లీ వనితల పైన ఆంక్షలు ఉన్నప్పటికి వాటిని గౌరవిస్తూనే స్త్రీలు చదువుకోవాలని విస్తృతమైన ప్రచారం చేసేవారు.

నిజాం కాలం విద్యా సంస్థలలో ఉర్దూ తప్పని సరి అదే మాధ్యమంలో చదువుకోవాలసిందే. 1918 ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభ దశలో తరగతి గదిలో ఆడవాళ్ళు మగవాళ్ళు కుడి ఎడమ భాగాలగా కూర్చున్నప్పుడు ఒకరికి ఒకరు కనిప్పించ కుండా మధ్యలో ఒక తెర( కర్టెన్) ఏర్పాటుచేసి పాఠ్యాంశాలు బోధించేవారట ఈ ఇరువురికి మధ్యలో అధ్యాపకు పాఠ్యాంశాలు బోధించేవారంట. దీనిని బట్టి నిజాం ఆ కాలంలో ముస్లీ మహిళలకోసం కట్టు దిట్టమైన ఏర్పాట్లులు చేసే వారు. ఆ కాలంలో ముస్లీం సంప్రదాయాలను గౌరవిస్తూనే స్త్రీలలో సాంఘిక చైతన్యం తీసుకువచ్చారు మసూద బేగం. ఒక్క ముస్లీ స్త్రీల అభ్యున్నతికోసమే కాక హిందూ మహిళల అభ్యున్నతికి కృషి చేశారు.

హైదరాబాదులో తమ తల్లి స్థాపించిన అంజుమన్ %-%ఏ- ఖవాతీన్ సంస్థ ద్వారా పేద ప్రజలను ఆదుకుని వారి చదువులు చెప్పించారు.అదే సమయంలో పేదవాళ్ళకోసం ఏడు పాఠశాలలను స్థాపించారు. ఈ పాఠశాలలకు అధ్యక్షులగాఉంటూ పాఠశాలల పని తీరు పర్యవేక్షించి పేద విద్యార్థులకు అండగా ఉండేవారు.బాలికలకోసం ప్రత్యకమైన పాఠశాలను కూడ స్థాపించారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు ఉచి విద్యను అందించారు .మాసూద బేగం కు అన్ని విషయాలలోనూ భర్త ప్రొఫెసర్ హాసెయన్ ఆలిఖాన్ సహాయ సహాకారాలు అందించేవారు. ఆవె స్థాపించిన పాఠశాలలో ఉర్దూ మాధ్యమంలో నే విద్యబోధన జరిగేది. మసూద బేగం సామాజిక సేవకార్యక్రమాలలో పని చేయడ ఇష్టంగా భావించే వారు. రెడ్ క్రాస్ ,గైడ్స్ తో ఏబ్బది సంవత్సరాలు కలసి పని చేసినందుకు గానూ ఆమె సామాజిక సేవలను గుర్తించి భారత ప్రభుత్వం మసూద బేగం కు పద్మశ్రీ తో పురష్కారించింది.

నిజాం రాష్ట్రంలో ఇస్లాం మహిళల పై మత పరమైన ఆంక్షలు ఉన్నప్పటికి మత విశ్వాసాలను గౌరవిస్తూనే ఇస్లాం మహిళలను విద్యపట్ల చైతన్యం పరిచారు. ఆమె ఇస్లాం అయినా ఇతరు మతాల పట్ల గౌరవంతో ఉండేవారు. 1952 సం జరిగిన సాధారణ ఎన్నికలలో హైదరాబాదు నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా అసెంబ్లీకి పోటి చేసి గెలిచ్చారు. మొట్టమొదటి సారిగా హైదరాబాదు శాసన సభకు ప్రాతినిథ్యం వహించిన ఏకైక శాసన సభ్యురాలిగా, ముస్లీం మహిళగా పేరుగాంచారు. శాసన సభ్యురాలిగా అసెంబ్లీలో సబ్ధతగా ఉండేవారు కాదు.ఎప్పుడూ ఏదో ఒక అంశం పై చర్చ లేవనెత్తేవారు. రాజనీశాస్త్ర పరిజ్ఞానం కూడా ఎక్కువగా ఉండేది.ఆమె లెవలెత్తిన అంశాలను మిగతావారు కూడ సమర్ధించేవారు.

1960 సం హైదరాబాదు నుండి మొట్టమొదటి మహిళా సాంఘిక శాఖ మంత్రిగా పదవిని పొందారు.సాంఘిక శాఖ మంత్రిగా ఆ పదవికి న్యాయం చేశారు.ఆనంతరం 1967 సం లో భారత ప్రభుత్వం సాంఘిక సంక్షేమ బోర్డుకు అధ్యక్షులుగా నియమించింది.ఈ పదవిలో ఒకటినర సంవత్సరాలు పని చేశారు. ఎన్నో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థలలో గౌరవ సభ్యులుగా కొనసాగారు.ఆయా సంస్థల నిర్వహణలో పాలు పంచుకున్నారు.

లేడీ హైదర్ క్లబ్ కు, ఆల్ ఇండియా ఉమెన్స్ కౌన్సులకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు.ఇంటర్నేషల్ మహిళా సమావేశాలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యురాలుగా చాలా కాలంగా పని చేశారు.సిలబస్సుకు సంబందిచిన సంస్కరణలు చేశారు.మాసూద బేగం జీవించినంత కాలం సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూనే ఉన్నారు . ఆమె చేసిన సహాయం హైదరాబాదు ప్రజలు మర్చిపోనేనిది.నిజం రాష్ట్రంలో తొలిశాసన సభ్యురాలుగా మహిళ అభ్యుద సంస్కర్తగా మంచి పేరు ప్రఖ్యాత పొందారు. ఆ మానవత మూర్తి 1990 సం లో స్వర్గస్థులైయారు, ఆమె మన మధ్య భౌతికంగా లేక పోయినా ఆ మాతృమూర్తి సేవలు చిరస్మరనీయం.



**తెలుగు అధ్యాపకులు**
**ప్రభుత్వ జూనియర్ కళాశాల**
**నవాబుపేట వికారాబాద్ జిల్లా.ఫోన్**
**9908145323.**

# వరిలో ఆశిస్తున్న సుడిదోమ-తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి

పాలేరు మార్చి 07(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి దుబ్బు చేసే దశ నుండి ఈనే దశలో ఉందని, ప్రస్తుతం ఉన్న వాతావరణ సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని తెలియజేశారు. కావున, సకాలంలో దోమ ఉధృతి గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్ల, పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చటం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుంది. పైరు సుడులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుందని తెలిపారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవటం, తాలు గింజలు ఏర్పడడం లేదా నూర్చినప్పుడు నూక అవ్వటం జరుగుతుంది. పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడుపగటి ఉష్ణోగ్రతలు 25-30", రాత్రి ఉష్ణోగ్రతలు 21-20' సెల్సియస్ మధ్య ఉన్నప్పుడు,నత్రజనిని అధిక మోతాదులో వాడినప్పుడు,కాలి బాటలు తీయని పొలాల్లో పైరు తొలిదశలో ఆకులను ఆశించే పురుగుల నివారణకు ఈ పురుగు ఉధృతి ఎక్కువవుతుంది. నివారణకు



తొలి దశలో ఎసిఫేట్ 75 యస్ పి 1.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెప్యురాన్ 20 యస్.జి. 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు.జి 0.60 గ్రా. లేదా ట్రైఫ్లూమెజో పైరిమ్ 0.485 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% + ఎథిప్రోల్ 40% డబ్ల్యుజి 0.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు మందులు పిచికారి చేసే ముందు పొలంలో నీటిని తగ్గించి, పాయలు తీసి మొక్కల మొదళ్ళపై పడేట్లు పిచికారి చేస్తే మంచి ఫలితాలుంటాయని తెలిపారు. అనంతరం పామాయిల్ సాగు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు రాజీనామాల పర్వం త్వరలో భవిష్యత్ కార్యాచరణ



ఖమ్మం మార్చి 07( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా, ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా జర్నలిస్టులంతా ఐక్యం కావాలని పలువురు జర్నలిస్టులు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే( ఐజేయు), టీయూడబ్ల్యూజే హెచ్143 యూనియన్లకు చెందిన పలువురు జర్నలిస్టులు ఆయా యూనియన్లకు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా యూనియన్ నాయకులుగా చలామణి అవుతున్న వారు జర్నలిస్టుల జీవితకాల ఇళ్ల స్థలాల సాధన ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సొసైటీ పేరుతో ఇంకా మోసం చేస్తూ పాత్రికేయులను ఏమారుస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, అధికారులు, న్యాయస్థానాలు సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యపడదు అని తేల్చి చెప్పినప్పటికీ నాయకులు అమాయకులైన జర్నలిస్టులను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వివరించారు. అలాంటి వారి పక్కన ఉండి తోటి జర్నలిస్టులకు అన్యాయం చేసే ప్రక్రియలో భాగస్వాములం కాదలుచుకోలేదని తేల్చి చెప్పారు. వారి మోసాలను ఎండగట్టేందుకు యూనియన్లకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం, చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. రాజీనామా చేసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్ (వి6), దువ్వా సాగర్ (దిశ), కూరాకుల గోపి ( జనం సాక్షి), రాంపూడి నాగేశ్వరరావు(టీవీ 5), మానుకొండ రవికిరణ్( హెచ్ఎంటీవీ ), ఆవుల శ్రీనివాస్ ( సివిఆర్), మారెడ్డి నాగేందర్ రెడ్డి( జర్నలిస్ట్ టీవీ ), జి.యాకేష్ (జీ న్యూస్), కొామెర వెంకటేశ్వర్లు(వి 5), వెగినాటి మాధవరావు( మనమే సాక్ష్యం), ఆర్,అయ్యప్ప (6టీవీ ), ఎం సంజీవరావు( ఆజ్ తక్, ఇండియా టుడే), షేక్ సుభాన్( జనం సాక్షి), దగ్గుపాటి మాధవ్ రావు ( బి ఎన్ బి ), నాయుడు రామకృష్ణ (మహాన్యూస్ ), నలుబోల మధు శ్రీ ( ఆకాష్ జ్యోతి), కిరణ్ (వి 6), కెమెరా మేన్స్, అర్షద్ ఖాన్ (వి 6), ఫయాజ్ (ఐన్యూస్ ), యూసఫ్( డిడి న్యూస్ ), యకుబ్ పాషా ( మహా న్యూస్ ), గణేష్ ( హెచ్ఎంటీవీ ), శరత్ (జీ న్యూస్ ), సతీష్ (6టీవీ ), జాకిర్ (సీనియర్ వీడియో జర్నలిస్ట్ ), హరిప్రసాద్ ( డిఎన్బి న్యూస్ ), గుత్తికొండ నరేష్( సేన), నూకల రామచంద్ర మూర్తి ( దిశా), పెరుమాళ్ళపల్లి నాగార్జున( దిశా), సయ్యద్ అంజాద్ ( దిశా ), మహమ్మద్ రియాసతుల్లా (మున్సిఫ్), షేక్ జానీ పాషా( రూలింగ్ వన్, డక్కన్ విజన్), రంగా నాగేశ్వరరావు( సివిఆర్ ), ఉపేందర్ (దిశ), అన్సార్ పాషా (స్వేచ్ఛ), బెల్లంకొండ రాజేంద్రప్రసాద్( ఐ డ్రీమ్), దేవేందర్ (ఆర్ టీవీ), ఇంద్రసేన (ఉప్పెన), అశోక్ (యువగళం ), రవి( ఏబీఎన్ కెమెరామెన్) తదితరులు ఉన్నారు.

# ఖబర్దార్ గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



పాలేరు మార్చి 07(ప్రజా కలం న్యూస్) పాలేరు ఎదులాపురంశుక్రవారం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ ఖబర్ధార్ పటాన్ చెరువు ఎం ఎల్ ఎ గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ లో ఎం ఎల్ ఎ గా గెలిచి బతకడానికి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ నీ దుర్భాషలాడి,అవమాన పరిచి,అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ నీ ఒక్క మాట అన్న ఊరుకునేది లేదన్నారు.దుర్భాషలాడిన గూడెం మహిపాల్ రెడ్డి నీ వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కోరతామని అన్నారు.త్వరలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కలిసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని కోరతామన్నారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## వికసిత భారత్ యువ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

పాలేరు మార్చి 07( ప్రజా కలం న్యూస్) కూసుమంచి వికసిత భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,




సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి, జిల్లా స్థాయి పోటీలకు ఖమ్మంలో గల కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలను నోడల్ సెంటర్ గా ఎంపిక చేశారని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో గల 18- 25 సంవత్సరాల వరకు గల యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, సంబంధించి మార్చి 9వ తేదీ వరకు మై భారత్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ చైర్మన్, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. రమణారావు, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. శ్రీనివాస రావు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఆఫీసర్ భానుచందర్, డా. ఎం. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రాణ ప్రతిష్టకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

పాలేరు మార్చి 07( ప్రజా కలం న్యూస్)

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం జుజ్జులరావుపేట గ్రామం నందు శ్రీ సీతారామాంజనేయ ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి



సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి, ఖమ్మంరూరల్, నెలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు , మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ నాయకులు స్థానికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

